

విద్యుత్ వెలుగుల్లో భద్రాద్రి రామాలయం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 22, డిసెంబర్ 2023 | 16 పేజీలు


# నేడు తెప్పోత్సవం

వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం

సర్వం సిద్ధం అంటున్న అధికార యంత్రాంగం

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఏఎస్పీ

16లో..

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఈ నెల 13వ తారీఖు నుండి అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. కాగా ఈ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రథమ ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. శుక్రవారం సూర్యస్తమం వేళ స్వామి వారు గౌతమీ నదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై విహరించనున్నారు. ఈ నేపథ్యంలో దేవస్థాన అధికారులు గురువారానికి



ప్రత్యేక తెప్పను అలంకరించి సిద్ధం చేశారు. శ్రీస్వామి వారు విహరించేందుకు గోదావరిలో ట్రయన్ రన్‌ను సైతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లును పూర్తి చేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు.



## ముక్కోటి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

భక్తులు యంత్రాంగానికి సహకరించాలి

సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అదనపు సర్వీసులు ఏర్పాటు

22, 23 తేదీల్లో మద్యం, మాంసాహారం విక్రయాలు నిషేధం

జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

9లో..



2లో..

# ఏజెన్సీలో.. హై అలర్ట్

నేడు భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు

అప్రమత్తం అయిన పోలీసులు

టార్గెట్ నేతలు జరభద్రం

సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి

పోలీసుల తాకీదు

ఏజెన్సీ ప్రాంతానికి రాత్రి బస్సు సర్వీసుల నిలిపివేత



చర్ల, ప్రభాతవార్త: భారత్ బంద్ నేపథ్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో అలజడులు సృష్టించారు. మావోల అలజడుల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా నిఘా పెంచారు. జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలలో విప్లవోద్యమంపై భద్రతా బలగాలు జరుపుతున్న అణిచివేత దాడులను

## 27న సింగరేణి ఎన్నికలు జరపాలని

# హైకోర్టు ఆదేశాలు

కార్మికుల్లో తొలగిన సందిగ్ధం

కొత్తగూడెం, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ సంస్థలో ఈ నెల 27వ తేదీన గుర్తింపు సంఘం ఎన్నికలు యథావిధిగా నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎనర్జీ సెక్రటరీ ఒక రెండు నెలల సమయం ఇవ్వాలని కోరగా, ఫిర్యాదును స్వీకరించి, 18న కౌంటర్ అఫిడవిట్ వేయాలని హైకోర్టు సూచించింది. వాదోపవాదాల అనంతరం ఎన్నికలు యథావిధిగా నిర్వహించాలని ఆదేశాలను జారీ చేసింది. దీంతో కార్మిక సంఘాల నాయకులలో, కార్మిక వర్గంలో సందిగ్ధం తొలగిపోయింది. గురువారం నాడు వెలువడిన ఈ తీర్పు పట్ల 13 కార్మిక సంఘాలతోపాటు 39 వేల మంది కార్మికులు సందిగ్ధం నుంచి



2లో..



2లో..

## రెవెన్యూ సమస్యలు త్వరితగతిన

# పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, డిసెంబర్ 21, ప్రభాతవార్త : రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్స్, భూసేకరణ, బల్క్ సమస్యలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ సంబంధ దరఖాస్తులపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాల న్నారు. ధరణికి సంబంధించి, టీఎం 33 ద్వారా వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ వున్న వాటిని యుద్ధ ప్రాతి పదికన పరిష్కారిం చాలన్నారు. జిఎల్ఎం సక్సేషన్, మ్యుటేషన్ ల దరఖాస్తుల ఫైళ్లు వెంటనే సమర్పించాలన్నారు. ఫైళ్లను సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో భద్ర పరచాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ వేగం చేయాలన్నారు. పోస్ట్ అవార్డ్ పనులపై చర్యలు తీసుకోవాని అన్నారు. స్ట్రక్చర్‌లకు చెల్లింపులు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ లకు సంబంధించి స్టాట్ లు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. దరఖాస్తుదారులకు సమయం ఇచ్చి, దరఖాస్తులు

# ఏజెన్సీలో హై అలర్ట్

(మొదటి పేజీ తరువాయి..)

నిరసిస్తూ నేడు మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు అక్కడక్కడ అలజడులు సృష్టించారు. మహారాష్ట్ర, చత్తీస్‌ఘఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విధ్వంసాలకు పాల్పడ్డారు. జాతీయ రహదారులపై తిరుగుతున్న వాహనాలను నిలిపివేసి నిప్పంటించి దగ్ధం చేస్తూ ఘాతుకాలకు పాల్పడ్డారు. చత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గల బీజాపూర్, బహిరంగడ్ మధ్యలో 63వ నెంబర్ జాతీయ రహదారులపై తిరుగుతున్న వాహనాలను నిలిపివేసి నిప్పటించి దగ్ధం చేస్తూ ఘాతుకాలకు పాల్పడ్డారు. ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గల బీజాపూర్ బహిరంగడ్, మధ్యలో 63వ నెంబర్ జాతీయ రహదారిపై చెట్లు నరికి పడేసి బంద్ పాటించాలని పెద్ద ఎత్తున వాల్ పోస్టర్లు కరపత్రాలు వదిలారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో రోడ్డు పనులకు వినియోగిస్తున్న పలు వాహనాలను దగ్గం చేశారు. తాజా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం వీరాపురం వద్ద వాహనాలపై దాడులు చేసి కారును తగలబెట్టారు. సరిహద్దు రాష్ట్రం ఛత్తీస్‌ఘఢ్‌లోని అసిర్ గూడ వద్ద ఆర్టీసీ బస్సుతో పాటు రెడు లారీలను తగలబెట్టారు మావోయిస్టులు. చిడుమురు జాతీయ రహదారిపై వస్తున్న వాహనాదారులను కొట్టి తిట్టి పంపించారు. ఛత్తీస్ ఘఢ్‌లో ఆంధ్రప్రదేశ్



గన్నవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుతోపాటు టిప్పర్ కార్‌ను తగలబెట్టారు. భారత్ బంద్‌ను జయప్రదం చేయాలంటూ నినాదాలు ఇచ్చుకుంటూ వాహనాలకు నిప్పు పెట్టారు.

**-అంతా.. అప్రమత్తం**

మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. సరిహద్దు ప్రాంతాలలో మావోలు అలజడి సృష్టించ వచ్చున్న నిఘా వర్గాల సూచనల మేరకు సరిహద్దు భద్రతను కట్టుదిట్టం చేసి నిఘా పెంచారు. మావోయిస్టులే లక్ష్యంగా ప్రత్యేక పోలీసులు కూబింగ్ చేపట్టారు. సిఆర్‌పిఎఫ్ పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు గస్తీ తిరుగుతూ పాహరా కాస్తున్నారు. అటవి ప్రాంత గ్రామాల నుండి మైదాన ప్రాంతాలకు వచ్చే ఆదివాసీలపై ఓ కన్నువేసి అనుమానితులను ప్రశ్నించి వదిలేస్తున్నారు.

**-టార్గెట్ నేతలు జరభద్రం**

భద్రాచలం నియోజకవర్గ పరిధిలో మావోయిస్టు టార్గెట్‌లో ఉన్న ప్రజాప్రతినిధులను రాజకీయ పార్టీ నేతలను వ్యాపారులకు పోలీసులు హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. బంద్ నేపథ్యంలో మావోయిస్టులు ఏదైనా అఘాత్యానికి పాల్పడవచ్చున్న అనుమానంతో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఈ మేరకు వాళ్లకు తాకీదులు ఇచ్చినట్లు తెలిసింది.

**-రాత్రి సమయంలో బస్ సర్వీసుల నిలిపివేత**

బంద్ సందర్భంగా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో పలు ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను తగలబెట్టారు. నేటి బంద్ కారణంగా ప్రభుత్వ ఆస్తులైన ఆర్‌టిసి బస్సులను, ప్రైవేటు వాహనాలను రాత్రి సమయంలో నిలిపివేశారు. చర్ల, వెంకటాపురం, వాజేడు వెళ్లే నైట్ సర్వీసులను నిలిపివేసి వాహనాలను సమీపంలోని పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతంలోకి తరలించాలని ఆర్‌టీసీ అధికారులకు పోలీసు ఉన్నతాధికారులు సూచించారు.

**బీజాపూర్‌లో ప్రైవేటు బస్సును దగ్ధం చేసిన మావోయిస్టులు**

ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు రెచ్చిపోయారు. ఆవుపల్లి నుండి రాయ్‌పూర్ వెళ్తున్న రాయల్ ట్రావెల్స్ బస్సు దుగ్గాయిగూడ సమీపంలోని రాగానే మావోయిస్టులు ముట్టడించారు. బస్‌లో ఉన్న ప్రయాణికులు అందరిని దింపి బస్సుకు నిప్పు పెట్టారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఘటనా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి ట్రాఫిక్‌ను క్లియర్ చేసారు. ఈ ఘటనకు సంబంధించి ఆవుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసారు. పోలీసులు ఈ ఘటనను జీజాపూర్ ఎస్పీ ఆంజనేయ వర్ష ధ్రువీకరించారు.

# పల్లెప్రగతి నివేధికపై అడిషనల్ కలెక్టర్ సమీక్ష

**గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి.. జిల్లా అధనపు కలెక్టర్ శ్రీజా**

**ఏటూర్‌నాగారం,డిసెంబర్ 21 ,ప్రభాతవార్త:**

స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పల్లె ప్రగతి నివేధిక సమీక్ష సమావేశం ఏటూర్‌నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపూర్ ఐదు మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శ్రీజా హాజరై మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా నర్సరీలు, సిగ్రిగేషన్ షెడ్లు, శానిటేషన్, పల్లె ప్రకృతి వనాల గురించి సమీక్షించారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు చే యాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక జెడ్పి ఎస్‌హెచనఎస్ పాఠశాలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం సామాజిక వైద్యశాలను సందర్శించి వైద్య శాలలో ఉన్నటువంటి వార్డులన్నింటిని పరిశీలించారు. లేబర్‌రూమ్, ప్రసూతి,స్పెషల్ న్యూబర్న్ కేర్ యూనిట్, చిన్న పిల్లల వార్డును సందర్శించారు. వైద్యులందిస్తున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య,డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూప, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్, ఐదు మండలాల పంచాయతీ అధికారులు హన్మంతరావు, శ్రీకాంత్, రామకృష్ణ, వివిధ మండలాల పంచాయతీ కార్యదర్శులు మరియు అధికారులు, వైద్యాధికారి డా.అనీల్, ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# యస్‌డిఎఫ్ నిధుల ద్వారా పూర్తయిన భవనాలను వాడకంలోకి తేవాలి..

**నెలరోజుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి**

**కాళేశ్వరం 129సర్వే నంబర్‌లో జాయింట్ సర్వే నిర్వాహించాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**కాళేశ్వరం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయ అభివృద్ధి పనులకు మంజూరైన 25కోట్ల రూపాయలతో చేపట్టిన పనులలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ఈఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో పనుల పురోగతిపై సమీక్షా నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మింజూరైన నిధుల నుండి ఖర్చుచేసిన నిర్మాణ వ్యయాన్ని బేరుజూ వేసుకొని సరైన నివేదిక అందించాలన్నారు. ఇప్పటి వరకు ఖర్చుచేసిన వివరాలు పెండింగులో ఉన్న పనుల వివరాలు పూర్తి నివేదిక సమర్పించాలని అన్నారు. అలాగే గుత్తేదారు చేసిన పనులలో నాణ్యతను పరిశీలించి బిల్లుల చెల్లింపు చేయాలన్నారు. కార్యక్రమంలో కాళేశ్వరంలో గల 129సర్వే నంబర్‌లో మొత్తం భూమి 391ఎకరాలు ఉండగా 167.2ఎకరాలకు గెజిట్ ప్రకారం జాయింట్ సర్వే నిర్వహించి వారంలోగా నివేదిక అందించాలని సర్వే అనంతరం భక్తుల కొరకు డార్మెంట్రీ హల్ నిర్మాణాన్ని చేపట్టాలని ఫారెస్ట్ అధికారులను, స్థానిక తాసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 100రూముల వసతి గృహన్ని, భక్తులు అస్థికలు భద్రపరుచుకునే రెండస్తుల భవనాన్ని, రెండస్థులతో నిర్మించిన అన్నదాన సత్రాన్ని, సిఎం అతిధి గృహలను సంబంధిత అధికారలుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. నిర్మాణాలు పూర్తయిన భవనాలను వాడకంలో తేవాలని పూర్తయిన భవనాలకు విద్యుత్తు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పనకు అదనంగా గుత్తేదారుకు నిధుల చెల్లింపులో పగడ్బంది లెక్కలను రూపొందించి ఇప్పటి వరకు గుత్తేదారుకు ముట్టిన నిధులు ఇంకా చెల్లించాల్సిన నిధుల వివరాలను పూర్తిస్థాయిలో నివేదిక సమర్పించాలని పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాళేశ్వరం ఆలయ ఈఓ మహేష్ కుమార్, పిఆర్ ఏఈ దిలీప్ కుమార్, డిఈ సాయిలు, తాసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఏఈలు అశోక్, రవీందర్, అటవీ అధికారులు పాల్గొన్నారు.

# 27న సింగరేణి ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి..)

బయపడ్డారు. 2017 అక్టోబర్‌లో జరిగిన అనంతరం రెండు సంవత్సరాలకు నిర్వహించాల్సిన ఎన్నికలను గుర్తింపు సంఘం నాలుగేళ్ల కాలపరిమితి అని వాధించి, చివరకు ఆరు సంవత్సరాలు గడిచిన ఎన్నికలు నిర్వహించకపోవడంతో కొన్ని జాతీయ సంఘాలు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాయి. హైకోర్టు చొరవ వల్ల ఎట్టకేళకు ఈ నెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి రంగం సిద్ధం అయ్యింది.

# రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పరిష్కరించాలన్నారు. గుర్తించిన బల్క్ సమస్యలకు సంబంధించి చర్యలు వేగం చేయాలన్నారు. సర్వే, విచారణలు త్వరితగతిన పూర్తి చేసి, అర్హులకు పట్టాల జారికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలకు స్థల సేకరణలు పూర్తి చేయాలన్నారు. వేర్ హౌజింగ్ గోడైన్ల కోరకు ఒక్కో డివిజన్ లో 50 ఎకరాల చొప్పున భూ సేకరణ చేయాలన్నారు. ఎమ్మెల్యే పాయింట్ ల కొరకు ప్రతి మండలంలో 2 ఎకరాల భూమిని గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణల పై తీసుకున్న చర్యల నివేదిక సమర్పించాలన్నారు. జీవో 59 లో తిరస్కరణకు గురైన దరఖాస్తులకు సంబందించి, స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మీ సేవ దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎప్పటికప్పుడు రఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 1209 డొంకలు ఉన్నట్లు, ఇందులో 69 డొంకలు ఆక్రమణకు గురయినట్లు ఆయన తెలిపారు. సర్వే చేపట్టి, డొంకల్లో ఆక్రమణలు తొలగించి, ఉపాధి హామీ క్రింద రహదారుల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేయాలన్నారు. చెక్కులు సిద్ధం ఉన్నచోట పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. కోర్ట్ కేసుల విషయంలో టైం బాండ్, డైరెక్షన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆర్డీవో లు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, మండల తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఉపాధిహామి పనులు నిర్వహించాలి

**మరిపెడ,డిసెంబర్21,ప్రభాతవార్త**

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పనులను గ్రామాలలో పారదర్శకంగా నిర్వహించాలని డిఆర్‌డిఓ ఏపిడి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అధ్యక్షతన 13వ విడత మండల సమాజిక వేధిక సభ నిర్వహించారు. ఈసభకు ఆమె హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామసభలను నిర్వహించి ఉపాధిహామి పనుల లబ్ధిదారులను ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేవిధంగా చూడాలన్నారు. ఇప్పటివరకు 35గ్రామపంచాయతగీల రికార్డులను పరిశీలించామన్నారు. అందులో 80శాతం అవకతవకలే జరిగాయని అవినీతికి పాల్పడిన వారిని ఎవరిని వదిలిపెట్టేది లేదని కచ్చితంగా రికవరి చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఎంపిడివో కేలోతు దన్‌సింగ్, తొర్రూరు ఎంపిడివో సింగారపు కుమార్, ఏపివో యాకుబ్, ఉపాధిహామి పథకం జిల్లా గ్రీవెన్స్ అధికారి బెస్తం ఆదాం, ఏపిఓ మంగమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్‌నాయక్‌ను కలసిన డియంహెచ్‌వో అంబరీష

**మహబూబాబాద్,డిసెంబర్21,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రవీందర్‌నాయక్‌ను మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష గురువారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. హెల్త్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ కార్యక్రమాలను ముందంజలో ఉంచాలన్నారు. ఆయన వెంట డిప్యూటి డియంహెచ్‌వో మురళిధర్, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపివో రుక్ముద్దిన్, హెచ్.వి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి గురువారం కల్లూరు మండలంలో పలు బాధిత కుటుంబాలను చరవాణి ద్వారా పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన తూర్పు లోకారం గ్రామానికి చెందిన కల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు వాగదాని వెంకయ్య దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు, మాజీ మండల అధ్యక్షుడు ఏనుగు సత్యంబాబు, భుక్యా శివకుమార్ నాయక్, పెద్దబోయిన శ్రీనివాసరావు, తురాబ్ అలీ, భూక్యా కృష్ణ, బానోత్ పంతులు, రాధాకృష్ణ, బంకా వెంకటి, వాగదాని బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



వార్త విలేకరి కాకిత రామారావును పరామర్శించిన నాయకులు...

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన ప్రముఖ వార్త విలేకరి కాకిత రామారావు అత్త లక్ష్మీ రాఘవులు మృతిచెందగా గురువారం ఆమె పార్థివదేహాన్ని సందర్శించి,



ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు, పెద్దపల్లి నరసింహారావు, పి. వెంకటేశ్వరరావు, కాకిత శ్రీనివాసరావు, అబ్బూరి శ్రీధర్‌రావు, పెద్దబోయిన వెంకి, వెంకట్రామయ్య, లక్కినేని కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, పెద్దబోయిన నరసింహారావు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ నాయక్, తురాబలీ, భూక్య కృష్ణ, బుర్రి వీరయ్య, రంగు లక్ష్మణరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, బోబోలు రమేష్, బాణోతు పంతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రణాళికా బద్దంగా విద్యనభ్యసించాలి

**కల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

విద్యార్థులు ప్రణాళికా బద్దంగా విద్యనభ్యసించాలని వెనుకబడిన తరగతుల జిల్లా అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి అన్నారు. కల్లూరులోని బిసి వసతి గృహాన్ని ఆమె సందర్శించిన అనంతరం మధిర నియోజకవర్గ బిసి డివిజనల్ అధికారి దారా నరసయ్య సమీక్షలో నిర్వహించిన పదిలో ఉత్తమ ఫలితాల ప్రేరణ, అవగాహన తరగతుల్లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదవాలని, గ్రూప్ పద్ధతిలో చర్చించుకుని చదవాలని, చూడకుండా రాసి, అప్పజెప్పాలని, తల్లిదండ్రుల ఆశయాలను, లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషిచేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమాధికారులు రవీందర్, సైదులు, విష్ణువర్ధన్, కృష్ణ కిరణ్, కరుణాకర్, శ్రీనివాసరావు, శృతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, విష్ణు, విద్యార్థినీ విద్యార్థులు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులు మౌలాలి, రవికాంత్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు ముమ్మరం

## -స్వామివారి తెప్పోత్సవానికి సిద్ధం చేసిన హంస వాహనం
## -స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి సర్వం సిద్ధం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 22వ తేదీన గోదావరి నదిలో స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు హంస వాహనాన్ని సిద్ధం చేశారు. 23వ తేదీ శనివారం ఉదయం ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని




భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. భద్రాచల దేవాలయానికి అనుబంధంగా ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో రానున్న సందర్భంగా తగిన ఏర్పాట్లను చేశారు. పర్ణశాలలో జరుగుతున్న ముక్కోటి ఏకాదశి



పనులను దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీఓ జి.ముత్యాలరావు, సీఐ దోమల రమేష్‌లు గురువారం పర్యవేక్షించారు. గోదావరి



నదిలో జరిగే స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమానికి సిద్ధం చేసిన హంస వాహనంపై ట్రైల్ రన్ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానటేషన్ పనులను ముమ్మర పరిచారు. భక్తులు పుణ్యస్నానం ఆచరించే విదంగా స్థాన ఘట్టాల వద్ద గజ ఈతగాళ్లను సిద్ధపరిచారు. భక్తులు గోదావరి నదిలో లోతుగా వెళ్లకుండా నది వద్ద భారీకేడ్లను నిర్మించారు. పర్ణశాలకు వచ్చే వాహనాలను నిలుపుదల చేసేందుకు ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని కేటాయించారు. పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనం భక్తులకు త్వరితగతిన



జరిగేలా చర్యలు చేపట్టారు. భక్తులకు త్రాగునీరు, తాత్కలిక మరుగుదొడ్డులను నిర్మించారు. పర్ణశాలలో ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా దుమ్ముగూడెం సిఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# నేరాలు-దారుణాలు

## ప్రాథమిక పాఠశాలకు విరాళం అందజేత

**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమవంతుగా మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చల్ల శ్రీనివాస్‌రెడ్డి (వరంగల్) తనయుడు చల్ల సుభాష్ రూ.50వేల ఆర్థికసాయమందించారు. పాఠశాలలో నమోదై ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భోధన చేసేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు పోను మరో ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించి తరగతులు భోధిస్తున్నారు. కాగా వారికి ప్రతి నెల వేతనాలు ఇచ్చేందుకు బ్రాహ్మణపల్లి సర్పంచ్ పూనెం యాకయ్య, గ్రామానికి చెందిన పింగిలి మల్లారెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్ తదితరులు కూడా తమవంతు సాయమందిస్తున్నారు. కాగా చల్లా సుభాష్ కూడా స్థానిక పృథ్వీ యూత్‌క్లబ్ అధ్యక్షుడు ముత్యం శ్రీనివాస్‌తో కలిసి గురువారం ఆ పాఠశాల హెచ్ఎం నాంపెల్లి మల్లయ్యకు రూ.50వేలు అందజేసారు. ఈ సందర్భంగా హెచ్ఎం మల్లయ్య మాట్లాడుతూ పాఠశాలకు చేయూతనిస్తూ విరాళాన్ని అందజేసిన చల్ల సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో 1 నుండి 5 తరగతుల వరకు 62 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్నారని, పాఠశాలకు కేటాయించిన ఇద్దరు ఉపాధ్యాయులతో పాటు మరో ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్ ఇచ్చారని, తరగతుల నిర్వహణకు పూర్తిస్థాయిలో భోధనా సిబ్బంది సర్దుబాటు కాని పరిస్థితిలో మరో ఇద్దరు విద్యావలంటీర్లను కూడా నియమించి తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి వేతనాల చెల్లింపుల కొరకు సహకరిస్తున్న వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వాయిపాపన్న పోస్టల్‌స్టాంపు విడుదలపై హర్షం

**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

గౌడజాతి ముద్దుబిడ్డ, పోరాట యోధుడు దివంగత సర్దార్ సర్వాయి పాపాన్నగౌడ్ లాంటి బహుజన నాయకుడిని గుర్తించి ఆయన పేరుతో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపు రిలీజ్ చేయడం పట్ల సర్వాయి పాపన్నగౌడ్ గీతకార్మిక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కామగాని యాదిగిరిగౌడ్ హర్షం వ్యక్తం చేసారు. పాపన్నగౌడ్ తన కాలంలో గీతాకార్మికుల పట్ల కొనసాగుతున్న దోపిడిని అడ్డుకునేందుకు 1200 మంది సైన్యాన్ని తయారు చేసుకొని భువనగిరి గుట్టపై స్వంతంగా కోట నిర్మించుకొని అప్పటి నవాబురాజులపైన యుద్ధం ప్రకటించాడని, గీతాకార్మికుల విముక్తికి కృషి చేసాడని అలాంటి మహా పోరాట యోధుడికి గుర్తింపునిస్తూ మోడీ ప్రభుత్వం పోస్టల్ స్టాంపు ఆవిష్కరించడం ఎంతో సంతోషకరమన్నారు. గౌడజాతి పక్షాన ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యాదగిరి ప్రకటించారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కొరకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని నర్సంపేట సోషల్ వేల్ఫేర్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కుమారస్వామి ఒక ప్రకటణలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 18 నుండి జనవరి 6, 2024 వరకు విద్యార్థులు రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2023-24లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు నిర్వహించబడుతుందన్నారు. గురుకుల పాఠశాలలో సీటు సాధించుటకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.






## గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త:



2024-25 విద్యా సంవత్సరంలో అన్ని రకాల గురుకుల పాఠశాలల్లో(ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్) కేజీ టు పీజీ మిషన్‌లో భాగంగా బంగారు తెలంగాణ రూపొందించే క్రమంలో దళిత గిరిజన బహుజనలలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును వేయడానికి ఐదవ తరగతిలో ఇంగ్లీష్ మీడియంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల విద్యాలయాలలో ప్రవేశం పొందుటకు గాను అర్హత కలిగిన విద్యార్థుల నుండి అంతర్జాలం(ఆన్లైన్)లో దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకొని ఈనెల 18 నుండి 06.01.2024 వరకు ఆన్లైన్‌లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థి రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్‌ను పొందుపరచాలని, ప్రవేశ పరీక్ష తేదీ 11.02.2024 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లాలోని ఎంపిక చేయబడిన కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి పాఠశాలల్లో ప్రవేశం పొందుటకు కావలసిన పూర్తి సమాచారం కొరకు ఆన్లైన్‌లో గాని, లేదా సమీపంలోని ఏదైనా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయములను గాని సంప్రదించాలని, దీనికి సంబంధించి గురుకులాల యొక్క ప్రత్యేకతలు, విద్యార్థులకు అందించుచున్న సౌకర్యాలను, కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వర రాజు ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ తెలిపారు.

## భద్రాద్రి వచ్చే భక్తులకు బస చేయడానికి ఆన్‌లైన్‌లో రూముల సౌకర్యాలు

భద్రాచలం, ప్రభాతవార్త:

ముక్కోటి ఏకాదశి పర్వదినానికి విచ్చేయు భక్తులు బస చేయడానికి ఆన్లైన్ ద్వారా టిక్కెట్లు రూముల సౌకర్యాలు బుక్ చేసుకోవడానికి వెబ్సైట్ ద్వారా చేసుకోగలరని భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## విజేతలకు సానికొమ్ము బ్రహ్మారెడ్డి అభినందన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

కొత్తగూడెంలో బుధవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో 8, 10, 12 ఏళ్లలోపు బంగారు పతకాలు, రజత పతకాలు సాధించి, వచ్చే నెలలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన చిన్నారులను ప్రగతి విద్యానికేతన్ కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి అభినందించారు. వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం.సత్యనారాయణ, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణవతారంలో పర్ణశాల రామయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు గురువారం శ్రీకృష్ణవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు శ్రీకృష్ణవతార విశిష్టతను వివరించారు. దేవకీ వసుదేవలకు అష్టమ సంతానంగా జన్మించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన



వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని భక్తులకు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రొద్దుటూరుకు చెందిన వై.రమణయ్య ఆధ్వర్యంలో తులసీ జలంధర – హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్,ఇంచార్జ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారు నిజరూపమైన శ్రీరామవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## భద్రాద్రి దేవస్థానానికి డస్ట్‌బిన్‌లు వితరణ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త ::



శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న తడి, పొడి చెత్తలో భాగంగా దేవస్థానంకు 44 డస్ట్‌బిన్లు, పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ కొరకు 50 జతల సెఫ్టీ షూస్, గ్లోవ్స్, మాస్క్, అప్రోన్స్ ఐటీసీ వావ్ చీఫ్ మేనేజర్ ఉమాకాంత్ చేతులు మీదుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐటీసీ పీఎస్‌పీడీ చీఫ్ మేనేజర్ చెంగళ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పారిశుధ్యంలో, ఐటీసీ వావ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ఐటీసీ వావ్ చీఫ్ మేనేజర్ ఉమాకాంత్ మాట్లాడుతూ.. రామాలయంను గ్రీన్ టెంపుల్‌గా చేయుటలో ఐటీసీ వావ్ ఎల్లప్పుడూ తన వంతు సహయ సహకారాలు అందిస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ సత్యశ్రీనివాస్, ఆలయ సిబ్బంది, ఐటీసీ వావ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోశాల నిర్వహణకు విరాళం సమర్పించిన అమెరికా అక్కచెల్లెళ్ళు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల నిర్వహణ నిమిత్తం అమెరికాకు చెందిన నడింపల్లి సాహితీ సాయికస్తూరి (యూఎస్ఏ) రూ.50వేలు, తన సోదరి నడింపల్లి ప్రణతి వర్మ రూ.11,111లు సమర్పించారు. దేవస్థానంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన నడింపల్లి సాహితి సాయికస్తూరి కూచిపూడి నృత్య ప్రదర్శనతో భక్తులను ఆకట్టుకుంది. ప్రదర్శన అనంతరం గోశాల నిర్వహణ విరాళాన్ని సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు సమర్పించి రామభక్తిని చాటుకుంది. ఈ సందర్భంగా సాయిబాబా అమెరికా అక్కచెల్లెలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీను ఉన్నారు.

## భద్రాద్రి రామయ్యకు మకరతోరణాలు బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి విజయవాడకు చెందిన అందలం బద్రీనాథ్, ధనలక్ష్మి దంపతులు మరియు ఆర్నా లండన్‌కు చెందిన చలవాది శ్రీనివాసరావు, రాధికవర్ధిని దంపతులు రాగి మీద బంగారపు కోటింగ్ గల రెండు మకర తోరణాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. వీటి విలువ రూ.2లక్షలు ఉండనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో దాతలకు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దాతలు శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీరామవతారాన్ని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబిత సవరణపై శిక్షణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని బూత్ లెవల్ అధికారులకు, నాలుగురు సూపర్వైజర్లకు ఓటర్ల జాబిత సవరణపై గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో తహసిల్దార్ చంద్రశేఖర్, మాస్టర్ ట్రైనర్ నవీన్ బూత్ లెవల్ అధికారులకు శిక్షణను ఇచ్చారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా సవరణ చేయాలని, ఫోటో ఐడెంటి కార్డులలో ఎలాంటి తప్పులు లేకుండా జారీ చేయుటకు చర్యలు చేపట్టాలని తదితర అంశాలపై శిక్షణ కల్పించారు. మరణించిన వారిని ఓటర్ల జాబిత నుండి తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవో నవీన్, 40 మంది బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# 12న పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

**నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి**

**విద్య కాషాయీకరణకు తెగపడుతున్న బిజెపికి**

**వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి**

*బోనకల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

విద్యార్థి వ్యతిరేక విధానాలకు విద్య కాషాయీకరణకు తెగపడుతున్న బిజెపికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక బోనకల్ మండలంలో ఎఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై జనవరి 12న పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి 2020) పూర్తిగా విద్యా విధానాన్ని నిర్వీర్యం చేసే విధంగా, విద్య కాషాయీకరణ చేసే విధంగా ఉందని, తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణకి విద్యా సంస్థలను కేటాయించకుండా బిజెపి ప్రభుత్వం తెలంగాణ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్ఎఫ్ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జనవరి 12న ఢిల్లో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.నాగుల్ మీరా, వెంగళ ఉజ్వల్, నాయకులు గిరి సుధాకర్, సాయి, నరేష్ పాల్గొన్నారు.






## అంగన్వాడీ సేవలు సక్రమంగా అందించాలి



*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తమ కేంద్రాల ద్వారా అన్ని రకాల సేవలను సక్రమంగా లబ్ధిదారులకు అందించాలని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజ్మీ ఆదేశించారు. మండలంలోని భూపతిపేట, కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ప్రాజెక్టు అధికారిణి సందర్శించి అక్కడ లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి వాటి నిర్వహణతీరును సమీక్షించారు. పూర్వ ప్రాథమిక విద్యను కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఏ విధంగా అందిస్తున్నది పరిశీలించారు. ఆటపాటల ద్వారా చిన్నారులను పూర్వ ప్రాథమిక విద్యవైపు ఆకర్షించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులుగా నమోదై ఉన్న చిన్నారుల శారీరక పెరుగుదలతో పాటు వారి బరువు, జబ్బల చుట్టుకొలతలను పరిశీలించిన సిడిపిఒ ప్రతినెల వీటిని అమలు చేస్తున్న తీరును రికార్డుల పరిశీలన ద్వారా క్రాస్‌చెక్ చేసారు. పెరుగుదల పర్యవేక్షణ కార్డులను కూడా నిరంతరం నిర్వహిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించారు. ఆరోగ్యలక్ష్మి కింద కేంద్రంలో వండిపెట్టే పోషకాహార పదార్థాల నాణ్యతను కూడా సిడిపిఒ ఈ సందర్భంగా పరిశీలించారు. పోషకాహారం అందించేందుకు కేంద్రాలకు సరఫరా చేస్తున్న సామాగ్రి వినియోగాన్ని స్టాకు రిజిష్టర్ల తనిఖీ ద్వారా పరిశీలించారు. కేంద్రాల సందర్శన అనంతరం సదరు వివరాలను సిడిపిఒ నిలోఫర్‌అజ్మీ స్థానిక విలేకరులకు తెలిపారు.

# ఎస్ఎస్‌సీలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి రామారావు కోరారు. మండలంలోని అయోధ్యా పురం ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేసారు. గత సంవత్సరం ఈ పాఠశాల నుండి ఎస్ఎస్‌సి ఉత్తీర్ణత శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం ఎస్ఎస్‌సిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందులో కనీసం ఇద్దరు విద్యార్థులైనా 10 జిపిఎ సాధించేలా వారిని సిద్ధం చేయాలని కోరారు. ఇప్పటి నుండే ఎస్ఎస్‌సి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అన్ని సబ్జక్టుల్లో వారిని నిష్ణాతులను చేయాలని సూచించారు. అయోధ్యాపురం హైస్కూల్‌ను ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రంగా నిర్వహిస్తున్న క్రమంలో ప్రాంగణంలో అందుబాటులో ఉన్న కనీస మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహారం, మధ్యాహ్నభోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడిన డిఇఒ ప్రభుత్వం జారీ చేసిన మెనూను ప్రతి రోజు పాటించాలని సూచించారు. పాఠశాల నుండి విద్యార్థులు వెళ్లిపోయినప్పటికీ వారు మీ సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది కూడా ప్రతిరోజు మధ్యాహ్న భోజన ప్రక్రియను పర్యవేక్షిస్తూ మెనూ ఖచ్చితంగా పాటించేలా చూడాలని సూచించారు. డిఇఒ వెంట ఎసిజిఇ శ్రీరాములు పాఠశాల సందర్శనలో పాల్గొనగా ఇంచార్జి హెచ్ఎం మహ్మద్ షాహిద్ పాఠశాల నిర్వహణ గురించి వివరించారు.



## హమాలీ కార్మికులకు కొత్త రేట్లు నిర్ణయించాలి




*కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

కేసముద్రం వ్యవసాయమార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ కూలి, బండి హమాలీలు ట్రేడింగ్ కంపెనీలకు సంబంధించిన వ్యాపారుల తో రేట్ల విషయంలో కుదుర్చుకున్న ఒప్పందం గడువు పూర్తవుతు న్నందున నూతన రేట్ల నిర్ణ యానికి చర్యలు చేపట్టాలని ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న కోరారు. ఈమేరకు గురవారం మార్కెట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌కు ఏఐసిటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. గత సంవత్సరం కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద గడువు ఈనెల 31తో ముగియనుందని, తిరిగి నూతన రేట్లను నిర్ణయించి 2024 జనవరి 1 నుండి వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు మార్కెట్ చైర్మన్, మార్కెట్ అధికారులు మధ్యవర్తిత్వం చేపట్టి నూతనరేట్ల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దిశగా చర్యలు లేని పక్షంలో సరుకుల లోడింగ్, ట్రేడింగ్ కంపెనీలలో పనులను నిలిపివేస్తామని తెలిపారు. మార్కెట్ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చిన వారిలో కూలి హమాలీ, వెంకన్న, సముద్రాల మల్లయ్య, సురేష్, ఉన్నారు.

# క్రషర్ పేలుళ్లపై ప్రజల ఆందోళన

**చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

మండలంలోని నెక్కొండ రోడ్డులో అయోధ్యాపురం గ్రామ సమీపంలోని బోడగుట్ట వద్ద నిర్వహిస్తున్న ఓ స్టోన్ క్రషర్‌లో చేపడుతున్న బాంబ్ బ్లాస్టింగులపై ఆ పరిసర గ్రామాలకు చెందిన వారు ఆందోళన వ్యక్తం చేస్తూన్నారు. క్రషర్‌లో చేపడుతున్న భారీ పేలుళ్ల కారణంగా గుట్ట పరిసరాల్లో ఉన్న పంటపొలాల్లో రాళ్లు ఎగిరిపడి పంటలు ధ్వంసమవుతున్నాయని, దుమ్ము పేరుకుపోతేన్నదని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా క్రషర్‌కు సమీపంలో ఉన్న గాజులగట్టు దాని శివారులోని కొన్ని తండాల్లోని ఇళ్ల బాంబు బ్లాస్టింగుల ధాటికి గోడలు, శ్లాబులు పగుళ్లు చూపుతున్నాయని ఆరోపిస్తున్నారు. క్రషర్ నిర్వాహకు గుట్టపై పేలుళ్లు జరుపుతున్నప్పటికీ అప్పుడప్పుడు చోటు చేసుకుంటున్న భారీ పేలుళ్ల ప్రజలను కలవరపెడుతున్నాయి. గతంలో ఆగస్టు మాసంలో ఈ క్రషర్‌లో జరుగుతున్న పేలుళ్లపై పరిసర రైతులు, గాజులగట్టు గ్రామస్తులు క్రషర్ వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఆ తర్వాత రెండు రోజులకు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు. దీనిపై మైనింగ్ అధికారులు క్రషర్‌ను సందర్శించి విచారణ కూడా చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినప్పటికీ పేలుళ్లు అదే విధంగా చేపడుతున్నారని, ఈనెల 20 రాత్రి సమయంలో జరిగిన భారీ పేలుడు కారణంగా పంట చేలలో రాళ్లు ఎగిరి పడ్డాయని, కొందరి ఇళ్ల గోడలకు పగుళ్లు చూపాయని ఆరోపిస్తూ అదేరాత్రి కొంత మంది క్రషర్ వద్ద ఆందోళనకు దిగగా అక్కడికి చేరుకున్న పోలీసులువారిని శాంతపరిచారు. గురువారం గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసిన క్రమంలో క్రషర్‌ను సందర్శించిన ఎస్ఐ అక్కడి పరిస్థితులపై ఆరా తీసినట్లు తెలిసింది. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా క్రషర్‌లో చేపడుతున్న బ్లాస్టింగ్‌లను నియంత్రిం చాలని, అధికారులు దీనిపై తగిన చర్యలు చేపట్టాలని పలువురుగ్రామస్తులుడిమాండ్ చేస్తున్నారు.






## రాజ్యాంగ వ్యవస్థను అవహేళన చేయడమే ఇండియా కూటమి సంస్కృతి

**- కేవీ రంగాకిరణ్**

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



రాజ్యాంగ వ్యవస్థను అవహేళన చేయడమే ఇండియా కూటమి సంస్కృతి అని, రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖండ్‌ని అవహేళన చేయడం పట్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. బస్టాండ్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉప రాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధన్‌ఖడ్‌ని విపక్ష కాంగ్రెస్ ఎంపీలు అవహేళన చేయడం సరికాదని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ధర్నా చేశారు. పార్లమెంట్ ఆవరణలో విపక్ష కాంగ్రెస్ ఎంపీలు రాజ్యసభ చైర్మన్‌ను అనుకరిస్తూ వారి హావభావాలను చూపెడుతూ ఎగతాళి చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి శ్రీనివాసరావు, జంపన సీతారామారాజు, వెంకటేశ్వర్లు, నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.





## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:

డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ కేక్‌కట్ చేశారు. ఏన్కూర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న గురువులు అగస్టీన్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మోదుగు జోగారావు, చంద్రగిరి అంజి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీలో చేరికలు




కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:

ఐఎన్‌టీయూసీలో మెయిన్ ఆస్పత్రిలో నిచేస్తున్న ఆస్పత్రి కార్మికులు ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ సందర్భంగా కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్, అభిషేక్‌లు చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఐఎన్‌టీయూసీ గడియారం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. విల్సన్, సుబ్రహ్మణ్యం, మంతెన బాలకృష్ణలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి టీబీజీకేఎస్ నాయకుల జంప్...!!

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



సింగరేణిలో ఇన్ని రోజులు గుర్తింపు సంఘంగా ఉన్న తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కార్పోరేట్ ముప్పాని సోమిరెడ్డిల సమక్షంలో 20 కార్లలో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. తామంతా మూకుమ్మడిగా యూనియన్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని చెప్పినట్లు తెలుస్తోంది.

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ముగ్గురు నేతలు

**- కాంగ్రెస్ చేరేందుకు నిర్ణయం**

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ అను బంధ టీబీజీకేఎస్ ముఖ్య నేతలు ముగ్గురు రాజీనామా చేయడంతో పార్టీకి గట్టి షాక్ తగిలినట్లైంది. టీబీజీకేఎస్ అధ్యక్షుడు బి, వెంక ట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్య రాజీనామా చేశారు. ఈ మేరకు టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు పంపించారు. అయితే యూనియన్ ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెప్పడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యూనియన్ బలోపేతం కోసం తాము ఎంతో కష్టపడి పనిచేశామని, ఎన్నికల్లో పోటీ చేయకుండా కార్మికులకు ఎలాంటి న్యాయం చేస్తామంటూ నాయకులు ప్రశ్నిస్తూ అధినాయకత్వం నిర్ణయంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో సింగరేణిలో కూడా బీఆర్ఎస్ గెలుపొందకపోతే మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందుకే అసలు పోటీ చేయడం లేదని చెప్పడంతో నాయకులంతా ఈ నిర్ణయానికి పూనుకున్నట్లు అవగతమవుతోంది. పార్టీ సూచనలను సాకుగా చూపిస్తూ టీబీజీకేఎస్ నాయకులందరూ మూకుమ్మడిగా రాజీనామాలు చేసి వీరంతా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలుస్తోంది. తమ రాజీనామా లేఖను పంపినట్లు తెలుస్తోంది.

## ట్రిపుల్ తలాక్‌పై కేసు నమోదు

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:

ట్రిపుల్ తలాక్‌పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం కేసు నమోదైంది. ఉమ్మడి జిల్లాలో ఇదే మొట్టమొదటి కేసు. అయితే ట్రిపుల్ తలాక్‌ను కేంద్ర ప్రభుత్వం 2019లో రద్దు చేసిన విషయం తెలిసిందే. కాగా పాల్వంచ పట్టణంలోని ఓ వస్త్ర దుకాణంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న షేక్ జమీల్ తన భార్యకు ఇద్దరు సాక్షుల సమక్షంలో విడాకులు ఇచ్చినట్లు, ఈ మేరకు లాయర్ నోటీసులు పంపినట్లు ఆరోపిస్తున్నాడు. అయితే తనను మానసికంగా, శారీరకంగా తన భర్త వేదిస్తూ తన ముగ్గురు పిల్లలతో బయటికి పంపివేసినట్లు బాధిత మహిళ తెలిపారు. తమకు 2013 ఆగస్టులో వివాహం జరిగింది. ఇద్దరు పాపలు, ఒక బాబు ఉన్నాడని, ప్రస్తుతం తాను తల్లిదండ్రుల వద్ద ఉంటున్నానన్నారు. ఇద్దరు సాక్షుల సమక్షంలో నా భర్త నాకు విడాకులు ఇచ్చినట్లు చెప్తున్నాడు. కేంద్ర ప్రభుత్వం ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసినా నా భర్త నాకు ట్రిపుల్ తలాక్ ఎలా ఇస్తాడని జాతీయ మహిళా కమీషన్‌కు నేను ఫిర్యాదు చేశాను. అయితే గురువారం ఈ విషయంపై కేసు నమోదు చేసినట్లు తనకు సమాచారం అందించారన్నారు. అయితే జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



భారతదేశానికి చెందిన అపర గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గురువారం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల నందు ముందస్తు గణిత శాస్త్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్‌బాబు ప్రారంభించారు. అనంతరం మాగంటి శ్రీనివాస వరప్రసాద్,



రమేష్ బాబులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రామానుజన్ గణితంలో సాధించిన విజయాలను గణిత శాస్త్ర అభివృద్ధికై చేసిన కృషిని వివరించారు. కఠోర తపస్సుతో మనిషి అనుకున్నది సాధించగలడని, దానికి శ్రీనివాస్ రామానుజన్ నిదర్శనమని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసినటువంటి పాలిగన్స్ నమూనాలు, పైథాగరస్ సిద్ధాంతం, ప్రాబబిలిటీ, స్టాటిస్టిక్స్, వాస్తవ సంఖ్యలు, వైశాల్యము, చుట్టుకొలత, త్రికోణమితి, సంభావ్యత, మొదలైన అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్స్ మాగంటి శారద, మాగంటి సాయి సూర్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అవగాహన సదస్సు

కురవి,డిసెంబర్21,ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా గురువారం కురవి మేజర్ గ్రామపంచాయతీలో



అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు హాజరైన మండల ప్రజాపరిషత్ అధికారి పి.సరస్వతి మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం భారత ప్రభుత్వం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్‌పిజి కనెక్షన్‌లు, పేదలకు గృహాలు, ఆహార భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి దాని ప్రధాన పథకాల ద్వారా సంతృప్త మిషన్‌లో చురుకుగా నిమగ్నమైందన్నారు. సరైన పోషక ఆహారం, ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన త్రాగునీరు, నాణ్యమైన విద్య మొదలైనవి అర్హులైన వారందరికి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రేగూరి రఘుపతిరెడ్డి, ఎంపిటిసి చిన్నం భాస్కర్, వార్డు సభ్యులు నూతక్కి నర్సింహారావు, ఎపిజివిబి బ్యాంకు మేనేజర్ లోకేష్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

గార్ల, డిసెంబర్21 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నేడు శుక్రవారం ఉదయం 11గంటలకు ఎంపిపి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని ఎంపిడిఓ రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో విధిగా సమావేశంనకు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై సమావేశంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ ఓటమిని ఆశించిన వారు అండర్‌లైన్

**యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు**



ములకలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: కాంగ్రెస్ ఓటమిని ఆశించిన కోవర్టులను అండర్‌లైన్ చేశామని ఆ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కోరంపల్లి చెన్నారావు అన్నారు. బీఆర్ఎస్‌లో పనిచేసి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారె ఆదినారాయణను ఓడించేందుకు పనిచేసిన నాయకులు ఇప్పుడు సిగ్గులేకుండా గెలిచిన ఎమ్మెల్యేకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎలాంటి వారో పార్టీకి తెలుసునని, కోవర్టులను అండర్‌లైన్ చేశామన్నారు. నిజాయితీగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ జెండాను మోసిన కార్యకర్తలు అందరికీ కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అపోహలకు తావులేకుండా ప్రతి కార్యకర్త నియోజకవర్గంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై పోరాడాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రతి సామాన్యుడికి అందజేస్తామన్నారు.




## మంత్రి సీతక్కకు వినతి

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



పంచాయతీరాజ్ మంత్రి డి.సీతక్కకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఎస్‌సీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ కలిసి వినతి పత్రం అందించారు. ఏజెన్సీ ప్రాంత లక్షలాది మంది ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్లు జెడ్పీ టీసీ, ఎంపీటీసీ పదవులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో నామినేట్ పదవులు కేటాయించాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో వెనుకబాటు తనానికి గురైనర ఎస్సీ కులాలకు జిల్లా పరిషత్‌లో, మండల పరిషత్‌లో లక్షలాది మంది తరపున ఒక ప్రజాప్రతినిధి కూడా లేకపోవడంత తీరని అన్యాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి దయానంద్‌రావు, ఎనగంటి అర్జున్‌రావు, కృపాకర్, రజిని, అంబేద్కర్‌లు పాల్గొన్నారు.

## ఆర్వో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

చుంచుపల్లి, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పంచాయతీ సర్పంచ్ బానోత్ పద్మ ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌ను స్విచ్ ఆన్ చేసి పరిశీలించారు. ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో సింగరేణి వారు ప్రతీ ఒక్క గ్రామ పంచాయతీకి ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి శుద్ధమైన జలాలను ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏవీ కృష్ణారావు, రఘు, కో ఆప్షన్ జావేద్, వార్డు మెంబర్ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు బోడాస్ కనకరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో ఉన్న ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం, లక్ష్మీదేవిపల్లి మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, లగడపాటి రమేష్‌చంద్, ఐఎన్‌జేఏఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోగాని శ్రీనివాస్, మహ్మద్‌ఖాసీం, దివ్యాంగుల జేఏసీ నుంచి సతీష్, చాంద్‌పాషా, రూతమ్మ, టీచర్లు శౌరి ఇన్నయ్య, పాజియా తబ్బుమ్, భవిత టీచర్ జానకీ, స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పీవీకేకెలో ఐఎన్‌టీయూసీ గేట్ మీటింగ

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



సింగరేణి పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల కోసం గడియారం గుర్తుకు ఓటు వేయాలని ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ కోరారు. పీవీకే 5 ఇంక్లైన్‌లో జరిగిన ఐఎన్‌టీయూసీ గేట్ మీటింగ్‌లో పలు సంఘాల నుంచి భారీగా చేరికలు జరిగాయి. ఆగమవుతున్నటువంటి సింగరేణిని రక్షించడం కోసం, అణచి వేయబడుతున్నటువంటి కార్మికుల హక్కుల కోసం, కార్మికుల బంగారు భవిష్యత్తు కోసం ఐఎన్‌టీయూసీ గడియారం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాజేశ్వరరావు, రిషి, శంకర్, సైమన్, మురళి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ బీజీ ఎన్ఆర్ అటానమస్ డిగ్రీ, పీజి కళాశాల సమస్యలను పరిష్కరించాలి

### -డిగ్రీ, పీజీ విద్యార్థులకు కళాశాలలోనే స్కాలర్షిప్ ఉచితంగా చేయాలి

ఖమ్మం కార్పొరేషన్,(ప్రభాతవార్త):



పీడీఎస్‌యు ఎస్ఆర్ బీజీ ఎన్ఆర్ అటానమస్ డిగ్రీ, పీజీ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపాల్ జాకిర్లకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో అతిపెద్ద ఎస్ఆర్ బీజీ ఎన్ఆర్ అటానమస్ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులు సుమారుగా 4000పైగా చదువుతున్నారు. మహిళలకు బాయ్స్ సరిగా బాత్రూమ్స్ లేక క్లీనింగ్ చేయకుండా ఉన్న పరిస్థితి ఆ కళాశాలలో ఉన్నది మంచినీటి సౌకర్యం కల్పించాలి లైబ్రరీ 8:30 నిమిషాలకు ఓపెన్ చేయాలని స్కాలర్షిప్ ఆన్లైన్ ఉచితంగా చేయాలని డిగ్రీ పరీక్షలు ఫీజు విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులు గురి చేయకుండా ఫీజులు కట్టించుకోవాలని వారన్నారు. కానీ కళాశాలలో విద్యార్థుల దగ్గర్నుంచి స్కాలర్షిప్ ఆన్లైన్ చేయాలంటే 150 నుంచి 300పైగా విద్యార్థిని దగ్గర నుంచి వసూలు చేసిన పరిస్థితి కళాశాలలో కనబడుతుంది. కరెంటు ఫ్యాను లేక విద్యార్థులు అవస్థలు పడుతున్న ఈ ప్రభుత్వాలు ఏమి పట్టించుకోకుండా అధికారులు నిమ్మకి నీరు ఎత్తినట్లుగా కనపడిన పరిస్థితి ఉంది. కావున కళాశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ తక్షణమే విషయాలపై స్పందించాలని, లేనిపక్షంలో పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాలను హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు గాంధీ పవన్ మణికంఠ రాకేష్, భాస్కర్, అజయ్, సాయి, శ్రీకాంత్, నరేష్, గోపిరెడ్డి, సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీపథం ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గాంధీపథం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో విద్యార్థుల సమక్షంలో గాంధీపథం కన్వీనర్ చింతలచెర్వు గిర్జోష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గాంధీపథం నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ వాలీబాల్ జట్టుకు మహేష్ ఎంపిక

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సీహెచ్ మహేష్ ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన కాకతీయ యూనివర్సిటీ వాలీబాల్ సెలక్షన్స్‌లో కాకతీయ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ హవీలా, క్రీడా కమిటీ సభ్యులు రమేష్, వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌ను వారు అభినందించారు. ఈ నెల 22న కర్ణాటకలో జరిగే సౌత్ జోన్ అంతర్‌యూనివర్సిటీ వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికుడి మృతికి కొత్వాల సంతాపం

పాల్వంచ, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపాలిటీలోని నీటి సరఫరా విభాగంలో ఔట్ సోర్సింగ్ కార్మికుడి ఇమ్మడి రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం పాత పాల్వంచలోని ఆయన నివాసంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. పలువురు కాంట్రాక్టు వర్కర్లు, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ శాఖల కార్మికులు పాల్గొన్నారు.

# సింగరేణి డే వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జీఎం

**కొత్తగూడెం, డిసెంబర్ 21 – ప్రభాతవార్త:**

సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డిసెంబర్ 23వ తేదీన నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లను జీఎం పర్సనల్ కే.బసవయ్య పరిశీలించారు. ప్రధాన వేదిక, వివిధ విభాగాల వారు ఏర్పాటు చేసే స్టాల్స్ ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిథులకు, సింగరేనీ యులకు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో ఏజీ ఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు,సూపర్‌బజార్ ఎండీ సామ్యూల్ సుధాకర్, డీజీఎం సివిల్ పి.రాజశేఖర్, డీజీఎం మెయిన్ వర్క్‌షాప్ రాజీవ్ కుమార్, డీవైపీఎం సుశీల కుమార్, డీవైఎస్ఈ సివిల్ రవికుమార్,సీనియర్ పీవో కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులు

**- ఈనెల 23న ఘన సన్మానం**

**మణుగూరు,ప్రభాతవార్త, డిసెంబర్ 21ః**

బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పనిలో అంకిత భావంతో పనిచేసిన మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ముగ్గురు ఎంపికైనట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ గురువారం తెలిపారు. ఈ నెల 23న సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి స్టేడియ ంలో అత్యుత్తమ ఉద్యోగులను ఏరియా జీఎం దుర్గం రామ చందర్ చేతుల మీదుగా సన్మా నించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా కల్వల కుమార స్వామి (హెడ్ ఓవర్‌మెన్, పీకేఓసీ), గుజ్జల నారాయణ ( సీనియర్‌మైనిగ్ సర్దార్, కేపీయూ జీ), బుద్దరాజు రమాదేవి (సీనియర్ ఆయా ఏరియా హాస్పిటల్) ఎంపికయ్యారన్నారు. ఈ ఉద్యోగులకు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వో టూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏరియా కార్మిక సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

**– అత్యుత్తమ అధికారులు**

మణుగూరుఏరియా అత్యుత్తమ అధికారులగా ముగ్గురు ఎంపికయ్యారు. మణుగూరు ఏరియా పీకేఓసీ–2లో పనిచేసే జూనియర్ మైనింగ్ అధికారి దొడ్డల సుధాకర్‌బాబు, 132 కేవీ సబ్ స్టేషన్ నందు పనిచేసే డీవైఎస్(ఈఅడ్ఎం) కోట రాజిరెడ్డి, మణుగూరు ఓసీలో పనిచేసే అడిషనల్ మేనేజర్ వెన్నం నవీన్‌లు ఎంపికయ్యారు. ఈ నెల 23 సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి స్టేడియంలో నిర్వహించే ఫంక్షన్‌లో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఘనంగా సన్మానించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు.

# సింగరేణి డే వేడుకలను విజయవంతం చేయండి



**- జీఎం పర్సనల్ బసవయ్య**

**కొత్తగూడెం, డిసెంబర్ 21 – ప్రభాతవార్త:**

దక్షిణ భారతదేశ ఇంధన వనరుల అవసరాలను తీరుసూనత 135 ఏళ్ల ఘన చరిత్ర కలిగి తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాదినరి కల్పిస్తూ సంక్షేమ కార్యకలాపాల్లో తలమానికంగా నిలిచిన మన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొనే సినీ, టీవీ కళాకారుల ప్రదర్శనల గోడ పత్రికను ప్రధాన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. వేడుకలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో జీఎంలు బీఆర్ దీక్షితులు, కవితా నాయుడు, ఏజీఎంలు పాల్గొన్నారు.

# ప్రజలకు కావాల్సిన ధృవీకరణ పత్రాలు వెంటనే అందజేయాలి

**పాల్వంచ, డిసెంబర్ 21 – ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలు కోసం కావాల్సిన ధృవీకరణ పత్రాలు అందించడంలో వేగవంతం చేయాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు అన్నారు. ఈ మేరకు తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్రజల కోసం మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పాల్వంచ పట్టణంలో అవసరమున్న దృష్ట్యా మంజూరికి సిఫార్సు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో గౌరవ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలవనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో



నూకల రంగారావు, కొర్రాజుల విజయ్, రాంబాబు, వి.రాంబాబు, సోమయ్య, బాబు, తాళ్లూరి సత్యనారాయణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక నిల్వలను పరిశీలించిన మైనింగ్ అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 21 ః**

మండలంలోని రామానుజవరం. సాంబాయిగూడెం, కొండాయిగూడెం గ్రామల్లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు సీజ్ చేయడంతో గురువారం ఇసుకను మైనింగ్ అధికారులు పరిశీలించారు. కొందరు అక్రమార్కులు గోదావరి నుంచి అక్రమంగా తరలించి నిల్వచేసిన ఇసుకను, ఏలాంటి అనుమతులు లేకుండా తవ్విన గ్రామెల్‌ను మైనింగ్ ఏడీ జైసింగ్ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోన్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఉన్నారు.





# దీన స్థితిలో వృద్ధ దంపతులు

**ఆదుకోండి సారూ అంటున్న గ్రామస్తులు**

**పాల్వంచ రూరల్, డిసెంబర్ 21 – ప్రభాతవార్త:**

జిల్లాలోని పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామానికి చెందిన పత్తిపాటి సత్యం, మాణిక్యమ్మ వృద్ధ దంపతుల ధీనస్థితి అంతా ఇంతా కాదు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు వదిలేసాడు. కడుపున పుట్టిన కొడుకు పట్టించుకోకపోవడంతో వృద్ధ దంపతులు కుమిలిపోయారు. ఎలాగోలా కాలాన్ని గడుపుతున్న క్రమంలో ఆ ఇంటి వృద్దురాలు కిందపడి తుంటి ఎముక విరిగింది. అప్పటి నుంచి భార్యకు సతనయం బాగోగులు చూస్తున్నాడు. ప్రభుత్వం ఇచ్చే 12 కేజీల బియ్యం, రూ.2 వేల పింఛన్‌తో కుటుంబాన్ని నడిపిస్తున్నారు. ఇది చూసిన గ్రామ సర్పంచ్ దంపతులు చలించి చిన్నచిన్న ఖర్చులకు సహాయం చేశారు. అయినా కానీ ఆ సాయం ఎటూ సరిపోకపోవడంతో సర్పంచి భర్త నిమ్మల రాంబాబు సోషల్ మీడియా ద్వారా వీరి దీనస్థితిని తెలియజేశారు. అయినా కానీ ఎవరూ స్పందించకపోవడంతో ఈ దంపతుల పరిస్థితి చాలా దీనావస్థలో జారిపోయింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ... ఇది చూసిన వారెవరైనా దాతలుంటే స్పందించి వృద్ధ దంపతులను ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చొరవ చూపు వీరిని ఆదుకోవాలని వేడుకున్నారు.

# పిల్లలకు ఆటపాటలతో విద్యనందించేందుకు ఎల్ఈడీ టీవీలు అందజేత

**- జిల్లా సంక్షేమాధికారిణి విజేత**

**చంద్రుగొండ, డిసెంబర్ 21 – ప్రభాతవార్త:**



అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట పాటల ద్వారా విద్య నందించేందుకు ఎల్ ఈడీ టీవీలు అందజేస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి విజేత అన్నారు. చంద్రు గొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి లోని అంగన్‌వాడీ కేంద్రా లకు గురువారం ఎల్ఈడీ టీవీలకు ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, భూపాలపల్లి జిల్లాలను ఎంపిక చేసి సాక్ష్యం అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించారని అన్నారు. జిల్లాలోని 2060 అంగన్‌వాడీ కేంద్రాల్లో 350 కేంద్రాలను సాక్ష్యం అంగన్‌వాడీ కేంద్రాలుగా గుర్తించి వాటికి టీవీలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో నిర్మలాజ్యోతి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**పాల్వంచ, డిసెంబర్ 21 – ప్రభాతవార్త:**



ధనుర్మాస వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా శనివారం వైకుంఠ ముక్కోటి ఏకాదశి వేడుకలు, జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం విశేషాలు అర్చన, అభిషేకాలు, 108 సార్లు హనుమాన్ ఛాలీసా పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జనవరి 9వ తేదీన దీపోత్సవం, మంగళశాసనం, 12వ తేదీన ప్రతిష్టమైన ఉత్సవం 108 గంగాలతో దివ్య పాశం, నివేదన తీర్థ గోష్టి, 14వ తేదీన భోగి పండుగ, తిరునక్షత్రం గోదా అమ్మవారికి శ్రీ అమ్మవారి కల్యాణం, 15వ తేదీన శ్రీరామ పట్టాభిషేకం సోమవారం మకర సంక్రా ంతి, 16వ తేదీన విష్ణు నామ సంయుక్త పారాయణం అధ్యనోత్సవం ప్రారంభం, ఉత్సవ ప్రారంభం ప్రతీ రోజు ప్రత్యేక పూజ లు ఉంటాయని ప్రధాన అర్చకులు శేషాచార్యులు, నడదూర్ మురళీ కృష్ణ మాచార్యులు, సాతలూరి వెంకటాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కృష్ణావతారంలో ఆశీర్వదించిన భద్రాద్రి రామయ్య

-భక్తి పారవశ్యంతో ఉప్పొంగిపోయిన భక్తజనం

-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి గురువారం దశవతారాలలోని 9వ అవతారమైన శ్రీకృష్ణవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్స వమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగు రంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి కృష్ణవతారం





విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ..దేవకీ వసుదేవలకు అష్టమ సంతానంగా జన్మించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని భక్తులకు వివరించారు. కృష్ణవతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీస్వామి తిరువీధి సేవ ద్వారా భక్తులందరికి దర్శనమిస్తూ దేవస్థాన పురవీధులలో తిరిగి దేవస్థానంలోకి చేరుకున్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా కార్యక్రమంలో దేవస్థాన అధికారులు భవాని రామకృష్ణ, లింగాల సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం మిథిలా స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు నాగార్జునసాగర్‌కు చెందిన సీ.హెచ్.నారాయణ ఆధ్వర్యంలో భీష్మ ప్రతిజ్ఞ - హరికథను వినిపించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 5.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన జయమాధురి కూచిపూడి నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. 5.30 గంటల నుండి 6 గంటల వరకు కరీంనగర్‌కు చెందిన శారద సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో సంగీత కచేరి, 6 గంటల నుండి 6.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన కాండూరి అర్చన, హిమాంశి బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 6.30 గంటల నుండి 7 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన డా.సుందరవల్లి ఆధ్వర్యంలో సంగీత కచేరి, 7 గంటల నుండి 7.30 వరకు కొత్తగూడెంకు చెందిన సీతాలక్ష్మిప్రసాద్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన, 7.30 నుండి 8 గంటల వరకు ఖమ్మంకు చెందిన కొటూరి గాయత్రి బృందం ఆధ్వర్యంలో సంగీతం కార్యక్రమం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.






## మహిళలకు క్రీడాపోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 21 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి దినోత్స వ వేడుకల్లో భాగంగా మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. తొలుత క్రీడా పోటీలను ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఏరియా అధికారులు సింగు శ్రీనివాస్, వి. రామాశ్వరరావు, డి.నరేష్, సేవ సెక్రెటరీ షాకీరా, స్పోర్ట్స్ సూపర్ వైజర్‌జాన్‌వెస్లీ, కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, రామ్‌లాల్, దీపక్ పాల్గొన్నారు.

## పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త: తెప్పోత్స వం, వైకుంఠ ద్వారదర్శనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ముక్కోటి ఉత్స వాలకు భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా పోలీసు అధికారులకు సూచించారు. ఎస్పీ కార్యాలయంలో గురువారం అధికారులతో సమీక్షించారు. శుక్రవారం జరిగే తెప్పోత్స వం, శనివారం జరిగే వైకుంఠ ద్వారదర్శనానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు. భక్తులకు పూర్తి సమాచారం కోసం క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశామని, దానిద్వారా భక్తులకు పూర్తి సమాచారం వారి మొబైల్‌లోనే ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు.



# ముక్కోటి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

-భక్తులు యంత్రాంగానికి సహకరించాలి

-సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అదనపు సర్వీసులు ఏర్పాటు

-22, 23 తేదీల్లో మద్యం, మాంసాహారం విక్రయాలు నిషేధం

-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల




భద్రాచలం ప్రభాతవార్త: ముక్కోటి మహోత్స వాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం భద్రాచలంలో ఉత్తర ద్వార దర్శనం, గోదావరిలో స్వామివారి తెప్పోత్స వ కార్యక్రమాలను పరిశీలించారు. కలెక్టర్ ఉత్తర ద్వారదర్శన సెక్టార్లను, హంసవాహనం ట్రయల్‌రన్ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 22వ తేదీన జరగనున్న స్వామివారి తెప్పోత్స వం, 23వ తేదీ ఉదయం జరగనున్న ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాలకు విచ్చేయు భక్తులు మన అతిథులని, వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భక్తులు స్నానాలు ఆచరించడానికి బారికేడింగ్ దాటి గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట నియంత్రణ చేయాలని చెప్పారు. హంసవాహనంకు ముందు, వెనుక రెండు పైలెట్ నాటుపడవలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 40 మంది గజ ఈతగాళ్లు, 20 నాటు పడవలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అలాగే పర్ణశాలలో 20 మంది గజ ఈతగాళ్లు, 12 నాటుపడవలు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. బాణసంచాలు కాల్చు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఉత్తర ద్వార దర్శనం వీక్షనకు విచ్చేయు భక్తులు కేటాయించిన సెక్టార్లలో ప్రవేశానికి తప్పని సరిగా టిక్కెట్ కలిగి ఉండాలని చెప్పారు. భక్తులకు ఎవరికి కేటాయించిన సెక్టార్లలో వారే ప్రవేశించాలని చెప్పారు. ఏర్పాట్లు పర్యవేక్షణ, భక్తులు క్రమపద్ధతి పాటించేందుకు ప్రతి సెక్టారుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. సెక్టార్, లైజన్, ప్రోటోకాల్ విధులు కేటాయించిన అధికారులు ఉత్స వాలు పూర్తయ్యేంత వరకు విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రతి సెక్టారును భక్తులు గుర్తించేందుకు వీలుగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తుల యొక్క వాహనాలు నిలుపుదల చేసేందుకు పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం, బ్రిడ్జి పక్కన, జూనియర్ కళాశాల మైదానం, మార్కెట్ యార్డులలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని, అట్టి ఆటోలకు భక్తులు నామమాత్రపు ధర చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు. కోర్టు ప్రాంగణం, తానీషా కళ్యాణ మండపం,



రాయల్ లాడ్జి, దేవాలయంలో స్వామివారి ప్రసాదపు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పట్టణంలో రెండు రోజులు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని, భక్తులు యంత్రాంగానికి సహకరించాలని చెప్పారు. భక్తులకు సమాచారం అందించేందుకు కొత్తగూడెం బస్టాండు, రైల్వే స్టేషన్, భద్రాచలం బ్రిడ్జి పాయింట్, (టోల్‌గేట్) బస్టాండు, స్నాన ఘట్టాలు, విస్తా కాంప్లెక్సు, కూనవరం రోడ్, మార్కెట్ యార్డు, చర్ల రోడ్‌లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తప్పిపోయిన భక్తులు సమీపంలోని సమాచార కేంద్రాల్లో కానీ, భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08743-232444 నెంబర్లకు కాల్ చేయాలని చెప్పారు. సమాచార కేంద్రాల్లో భక్తులకు ఉపయోగపడు సమాచారపు కరపత్రాలు అందుబాటులో ఉంచాలని డిపిఆర్ఓను ఆదేశించారు. అత్యవసర సేవలకు అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బెడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. అత్యవసర చికిత్సా కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఏదేని అత్యవసర సేవలకు వినియోగించడానికి వీలుగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారిని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బంది ఏర్పాటుతో పాటు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను కేటాయించాలని డిపిఓకు సూచించారు. భక్తులు వేడుకలు వీక్షించేందుకు వీలుగా సెక్టార్లలో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. హూటల్లో తినుబండారాలు, స్వామివారి తీర్థప్రసాదాలు నాణ్యతలు పర్యవేక్షణ చేయాలని పౌర సరఫరాలు, ఆహార తనిఖీ అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. విధులు కేటాయించిన అధికారులకు, సిబ్బంది గుర్తింపు కార్డులు ధరించాలని, గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతి ఉంటుందని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం, మాంసాహారం విక్రయాలు నిలిపివేయాలని ఆబ్కారి, పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.రాంబాబు, మధుసూదన్ రాజు, ఎఎస్పి పరితోష్ పంకజ్, ఆర్డిఓ మంగీలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఎంపిఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నూతన కమిటీ ఎన్నిక

**ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ**

*పినపాక, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఏదూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి అనుబంధ సంఘాల మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్‌పి జిల్లా ప్రచార కార్యదర్శి వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన గురువారం జరిగింది. ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ మండల సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌ఛార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, విశిష్ట అతిథిగా వంగూరు ఆనందరావు మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించడంతోనే మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ, సామాజిక, రాజకీయ రంగాల్లో సమ న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ హక్కుల కోసం



జరిపే ఉద్యమంలో మాదిగ యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుగా పొడుతూరి వీర్రాజు మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గద్దల సాంబశివరావు మాదిగ, అధికార ప్రతినిధిగా కాళ్ల సతీష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా సోంపల్లి శశికుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా వీర్రాజు మాదిగ, తోకల సాంబయ్య మాదిగ, కార్యదర్శిగా జీలకర్ర వెంకటేశ్వర మాదిగ, ప్రచార కార్యదర్శిగా గిద్దె సాయి మాదిగలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దేవంగి రమణయ్య మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజ, ఎంఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు బోయిల్ల వెంకటేశ్వరరావు మాదిగ, మహజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, సోంపల్లి తిరుపతి మాదిగ, తాళ్లూరు చిన్న సైదులు మాదిగ, కొప్పుల వీరస్వామి మాదిగ, గద్దల నాగేశ్వరరావు మాదిగ, గంగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి అక్షితలను ప్రతిఇంటికి చేరవేయాలి

*అశ్వాపురం,ప్రభాతవార్త:*



జనవరి 22న జరిగే అయోధ్యలో జరగనున్న శ్రీ సీతారామ చంద్రస్వామివారి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షితలను జనవరి 1వ తేదీనుండి 15 వ తేదీ వరకు మండలంలోని ప్రతీ ఇంటికి చేరవేసేందుకుగాను అశ్వాపురంలోని రామాలయ ప్రాంగణంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ అశ్వాపురం మండల సమితి సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ నెల 26వ తేదీన అయోధ్య నుండి వచ్చిన స్వామివారి అక్షితలను మండలంలోని ప్రతీ గ్రామానికి అందజేసి జనవరి 1వ తేదీ నుంచి ప్రతి ఇంటికి పంపిణీ చేసేందుకుగాను అందరిని ఈ దైవకార్యక్రమంలో భాగస్వామ్యులను చేయాలని సంకల్పించి నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ అశ్వాపురం మండల సమితిసభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 21 :*



మణుగూరు లయనన్స క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన చిట్టిపల్లి నాగేశ్వరరావు అనే వ్యక్తి ఆనారోగ్యంతో ఇబ్బంది పడుతుండంతో రూ. 4వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీ కంపెనీల్లో స్థానికులకు 80శాతం ఉద్యోగాలు కల్పించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 21 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీలో పనులు నిర్వహించే మహాలక్ష్మి ప్రైవేట్ ఓబీ కంపెనీలో స్థానికులకు 80 శాతం ఉద్యోగా అవకావం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి గురువారం ఏరియా ఏస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోవిడ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

**తహసీల్దార్ వీరభద్రప్రసాద్**

*పినపాక, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



కోవిడ్ మహమ్మారి దేశంలో, రాష్ట్రంలో మళ్లీ పడగ విప్పుతున్న నేపథ్యంలో మండల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ వీరభద్రప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి సమస్యలు ఉన్నట్లయితే వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించుకుని వైద్యులు తెలిపిన సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య శాఖ కరోనా హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కరోనా తాజా వ్యాప్తి కారణంగా 10 ఏండ్లలోపు వారు 60 ఏండ్లు దాటిన వారు, గర్భిణులు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని వైద్య, ఆరోగ్య శాఖ సూచించిందని, తప్పని సరైతేనే బయట ప్రయాణాలు చేయాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు శానిటైజర్, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. మండల ప్రజలు సహకరించాలని తహసీల్దార్ కోరారు.

## ఆధార్ సెంటర్లు పెంచాలని ఆల్ పెన్షనర్స్ వినతి

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆధ్వర్యంలో గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెవిఎల్‌వి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో గురువారం భద్రాచల పట్టణంలో సీనియర్ సిటిజన్స్‌కు, ప్రభుత్వ పెన్షనర్లకు ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకొనుటకు ఆధార్ సెంటర్లు పెంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్‌కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భద్రాచలంలో రెండు సెంటర్లు మాత్రమే నడపబడుచున్నవి 1 హెడ్ పోస్ట్ ఆఫీస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వద్ద మాత్రమే నిర్వహించబడుతున్నందన అనేక ఇబ్బందులు పడుతున్నందన భద్రాచల పట్టణంలో ఇంకను చాలామంది ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, కావున ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని, మరిన్ని ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి డి.కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు వై.మంగయ్య, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, నాయకులు సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు, జి.మురళీకృష్ణ, టి.శివప్రసాద్, రాజలింగం, మాదిరెడ్డి రామ్మోహనరావు, సుధాకర్ రెడ్డి, బి.రాజు, ఎం.కిషన్ రావు, కన్నయ్య లాల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి

*అశ్వాపురం,ప్రభాతవార్త:*



అశ్వాపురం మండల కేంద్రంలో గురువారం నుండి జరుగుతున్న రాష్ట్రస్థాయి పాఠశాల అండర్ 17 బాలికల క్రికెట్ పోటీల ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ..ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులకు వసతి ఏర్పాట్లు చేసినటువంటి గౌతమీ నగర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి వీరాస్వామి, నిర్వాహకులు జిల్లా పాఠశాలలక్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి స్టెల్లా జ్ఞానవతి, గౌతమీనగర్ స్పోర్ట్స్ ఇంచార్జ్ కందుల శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, వీరన్న, నరేష్ పాల్గొన్నారు..

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప ఇరుముళ్ళు కార్యక్రమం

**-శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్పస్వాములు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజేయస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలదారులో ఇరుముడి కార్యక్రమం గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 41 రోజుల పాటు అయ్యప్పమాల ధరించి దీక్షలు చేసిన స్వాములు శబరిమలై యాత్రకు బయలుదేరారు. గురుస్వా ములు జీరి సత్యనారాయణరెడ్డి, పూదోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్పశరణుఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. శబరిమలై యాత్ర విజయవంతంగా నిర్వహించి అయ్యప్పస్వామి వారి దర్శనం చేసుకుని విజయవంతంగా తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పలువురు భక్తులు ఆకాంక్షించారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి గురువారం హైదరాబాద్‌కు చెందిన ఆర్.శైలజ తన తండ్రి పేరైన టి.తిరుపతిరావు చేతులమీదుగా రూ. 25వేల విరాళాన్ని అన్నదాన సత్రం ఇంచార్జ్ రాకేష్‌కు అందజేశారు. ముందుగా శైలజ శ్రీస్వామి వారిని దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన సత్రానికి వచ్చి ఈ విరాళాన్ని సమర్పించి భక్తులకు తమ స్వహస్తలతో భోజనం వడ్డించారు.

# కామేపల్లి లో ముగిసిన అయ్యప్ప భక్తుల నిత్యాన్నదానం



**కామేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41 రోజుల పాటు నిర్వహించిన నిత్యాన్న దాన కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. గ్రామ పెద్దల సమక్షంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాముల కోలాహలం తో నిత్య అన్నదానం ముగింపు కార్యక్రమం ను కన్నుల పండుగగా నిర్వహించారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములకు 41 రోజులు కామేపల్లి గ్రామంలో అయ్యప్ప భక్త మండలి వారు







అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజు భారీ పడిపూజ నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామేపల్లి అయ్యప్ప భక్తమండలి కమిటీ కి చెందిన కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, దుంపటి ఉపేందర్ స్వామి, కాశీపోయిన నవీన్ స్వామి, అమరబోయిన సతీష్ స్వామి, గుగ్గిళ్ళ రవి స్వామి, నిఖిల్ స్వామి, శివ స్వామి, గంట ప్రశాంత్ స్వామి, సతీష్ స్వామి, గ్రామ పెద్దలు అంతోటి అచ్చయ్య, పోలూరి రామచంద్రయ్య, అజ్మీర బన్సీ, కోటగిరి రాము, అజ్మీర రాజు ముప్పల రాము, గండమాల చందర్ రావు, కిషన్ స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల నల్ల బ్యాడ్జిలతో నిరసన



**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త** బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, బిజెపి రూరల్ ప్రధాన కార్యదర్శి వెంకన్న ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట వరంగల్ రోడ్డు మూల అమరవీరుల స్తూపం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాల్నే జగన్ మాట్లాడుతూ వ్యక్తులు దూసుకొచ్చి బాష్ప వాయువు ప్రయోగించి అందరినీ గందరగోళానికి సృష్టించడానికి కారణమైనారు ముఖ్యంగా దీని వెనక ఇండియా కూటమి మరియు రాహుల గాంధీ ప్రమేయం ఉందని తెలిసింది. 2024 జరిగే సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 3వ సారి భారీ మెజార్టీతో అధికారం చేజిక్కుకుంటుందని జీర్ణించుకోలేక బిజెపి పార్టీని అప్రతిష్ట పాలు చేయాలని ప్రతిపక్షం వారు కుట్ర పని ఇలాంటి గోరాలకు పాల్పడుతున్నారని అదేవిధంగా ఉపరాష్ట్రపతి కూడా అగౌరపరిచారని వెంటనే ఇండియా కూటమి సభ్యులు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో దేశ ప్రజల ఆగ్రహానికి గురి అవుతారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడోసారి గెలుపు తధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డపెల్లి నరసింహారావులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, వరంగల్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, యువ మోర్చా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 36వ మహా అన్నదాన కార్యక్రమం



**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త** నర్సంపేట పట్టణం యందు గురువారం శ్రీశ్రీ అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 36వ మహా అన్నదాన దాతలుగా శీలం నాగలక్ష్మి రామ కిషోర్ రెడ్డి దంపతుల శ్రేష్ట జన్మదిన సందర్భంగా సబ్ రిజిస్టర్ నర్సంపేట డాక్టర్ హిమబిందు డాక్టర్ శివానంద్ నాయక్ అమ్మ హాస్పిటల్ నర్సంపేట, లక్క నరేందర్, జాటోతు మంజిలాల్ చెన్నారావుపేట వాస్తవ్యులు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలాదార స్వాములకి భక్తులకి అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ 41 రోజుల మాల ధరించి దీక్షలో పాల్గొన్న ప్రతి అయ్యప్ప సేవ కులు శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములకు శబరిమలైలో అన్ని వసతులు కల్పించి భద్రత ఏర్పాట్లతో ఉన్న శబరిమలైని దర్శించి తమ సొంత నివాసానికి జాగ్రత్తగా చేరుకోవాలని అయ్యప్పను వేడుకున్నారు. 26 27 28 29 రోజులలో జరిగే మహాకుంభాభిషేకంలో పెద్ద మొత్తంలో దాతలుగా ఎందరు ఉన్నా గాని మాలదార స్వాములు1173 ఉండగా 80 శాతం ఆలయంలో జరిగే ద్వితీయ మహాకుంభాభిషేకం 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ కుంభాభిషేకంలో పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.


# రైతుబంధు వెంటనే అందించాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు బందును వెంటనే రైతు ఖాతాలో జమచేయాలని లేనిపక్షంలో రాజకీయాలకు అతీతంగా రైతులతో అసెంబ్లీని ముట్టడిస్తామని రైతు, బిఆర్ఎస్ నాయకుడు గాదెం రాజ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటణలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి పంట పనులు మొదలయ్యాయని రైతులకు పెట్టుబడి సహాయం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసామాట దేవుడెరుగు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతుబందు నిధులను విడుదల చేయండి అని సూచించినప్పటికి కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు రైతుబందు విడుదల చేయకపోవడంపై ఆంతర్యం ఏమిటని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటి వరకు కేవలం అర ఎకురం భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతుబందు రూపాయలు ఖాతాలో జమ అయ్యాయని అది సైతం నామమాత్రంగా జమకావడం బాదాకరమన్నారు. ఇలా రైతుల కన్నీళ్లను తుడువాల్సిన ప్రభుత్వం నేడు రైతు కంట నీరు చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతులంతా వెయ్యి కళ్లతో పెట్టుబడి సహాయం కోసం ఎదురు చూస్తున్నారని వారి ఇబ్బందులను గమణించి వెంటనే రెండు మూడు రోజుల్లో రైతుబందు నిధులను రైతుల ఖాతాల్లో జమచేయాలని లేని పక్షంలో రైతులకు అండగా, రైతుల ద్వారా అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఇల్లెందు వార్త



## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి




**ఇల్లందు, అర్బన్, డిసెంబర్21, ప్రబాతవార్త:** నేటి యువతరం మత్తు పదార్ధలకు అలవాటుపడి బంగారు భవిష్యత్తును బుగ్గపాలు చేసుకుంటన్నరని స్వాతంత్ర సమరయోదుడు రచయితచాగంటి కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ, మద్యం, మత్తు, గంజాయి వంటి వాటిని సేవిస్తున్న యువత మత్తులో అనేక ఆగాయిత్యాలకు పాల్పడుతున్నరన్నారు. స్త్రీల పైసైతం ఆఘాయిత్యాలకుపాల్పడుతురని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి యువత దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయు పని చేస్తుంది



**ఇల్లందు, అర్బన్, డిసెంబర్21, ప్రబాతవార్త:** కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం నిజాయిగా పోరాటం చేసే సీఐటీయును కార్మికులు అదరించాల్సి అవసరం ఉందని అసంఘం గౌరవ అధ్యక్షుడు రాజారావు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం జేకేఓసీ లో నిర్వహించి ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు ఆదేశానుసారం ఆనాటి ప్రభుత్వం సింగరేణిలో ఎన్నికలను నిర్వహించదన్నారు. ఈ విదానంతో కార్మికులకు, యాజమన్యానిక మధ్య దూరం పెరిగిందన్నారు. కార్మికుల సంక్షేమం కోసంపోరాట చేసి వారి హక్కుల సాధన కోసం పనిచేసై సంఘాన్ని గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అబ్బాస్, సిరాజ్‌అహ్మద్, సదానందం, అబ్దుల్ నబి, తాళ్ళూరి కృష్ణ, శంకర్, ఆలేటి కిరన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతమైనది అయ్యప్పమాలదారణ



**ఇల్లందు, టౌన్, డిసెంబర్21, ప్రబాతవార్త:** 41 రోజుల పాటు అత్యంత కఠినమైన ఆయ్యప్పదీక్షా మాలను ధరించిన స్వాములు దీక్ష ముగించుకునేందుకు గురువారం శబరిమలై బయలుదేరివెళ్ళారు. గురుస్వాములు, కోటీ, ఏ టు జేడ్ శ్రీను అధ్వర్యంలో తహశీల్ధార్ కార్యాలయం వద్ద ఉన్న విజయవిఘ్నేశ్వర ఆలయంలో దీక్ష చేపట్టిన స్వాములు దీక్షవిరమణ కోసం శబరిమలైకి వెళ్ళారు. 41 రోజుల పాటు నియమనిష్టలు, భక్తి, శ్రద్దలు, ఏకాగ్రతతో సాగిన ఈ దీక్ష ఎంతో పవిత్రమైదన్నారు. మాలదారణస్వాముల ప్రయాణంకు ఏలాంటా ఆటకం కలగకుండా ఆ అయ్యప్స ఆశ్సీసులు ఉండాలిని అ భగవంతున్ని కోరుకున్నారు.

# ఉప రాష్ట్రపతిని కించపరిచేలా వ్యవహరించడం సరికాదు

**చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

దేశ రెండో అత్యున్నతమైన వ్యక్తి అయిన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీష్‌గన్‌కడ్‌ను కాంగ్రెస్ నాయకులు కించపరిచేలా వ్యవహరించడం తగదని బిజెపి మండల పార్టీ కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎదుట ప్రతిపక్షాల ఎంపిలు కనీస విలువలు పాటించడం



లేదన్నారు. అంతేగాక ఆ పార్టీ యువనేత రాహూల్‌గాంధీ తన స్థాయిని దిగజారే విధంగా ప్రవర్తించాడన్నారు. ఇలాంటి వికృత చేష్టలు మానుకొని బేషరతుగా ఉపరాష్ట్రపతికి క్షమాపనలు చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు వనపర్తి మల్లయ్య, నూకల కృష్ణయాదవ్, దామెరుప్పుల శ్రీను, మామిడాల రమేష్, నామోజు బ్రహ్మాచారి, చీకటి చిరంజీవి, చంద్రమౌళి, చిన్న శ్రీను, అఖిల్, నవీన్, రవితేజ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మహాలక్ష్మి పథకం కొరకు మహిళలు పోస్ట్ ఆఫీస్‌లో

# సేవింగ్ ఖాతా ఓపెన్ చేసుకోవాలి

**నెక్కొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ క్రింద 500 రూపాయలు మరియు మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వబోతున్నది.ఇందు నిమిత్తం అందరూ పోస్ట్ ఆఫీస్‌లో సేవింగ్ ఖాతా ఓపెన్ చేయవలసిందిగా కోరుతున్నాము.రూపాయాలు 500తో మీరు పివోఎస్‌బి ఖాతా ఓపెన్ చేసుకోవచ్చును మరియు ఏటీఎం కార్డు కూడా



ఇవ్వబడును.ఈ ఏటీఎం కార్డు ద్వారా ఏ బ్యాంకు ఏటీఎంలోనైనా డబ్బులు తీసుకోవచ్చును, ఆన్‌లైన్ లావాదేవిలు కూడా చేసుకోవచ్చును.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుతున్నామని ఒక ప్రకటనలో జిల్లా వరంగల్ తపాలా పర్యవేక్షకులు ఎస్‌విఎల్‌ఎన్ రావు మరియు నెక్కొండ ఉపతపాలా పోస్ట్ మాస్టర్ మహమ్మద్ తౌసీమ్, యస్‌డి తన్వీర్ హైమద్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం ఉంటే అంగవైకల్యం అడ్డుకాదు

**శ్రీలేఖ పట్టుదల, కృషిని ఆదర్శంగా తీసుకోవాలి**

**మౌత్ పెయింటింగ్‌తో విద్యార్థులను అలరించిన శ్రీలేఖ**

**ఆత్మనూన్యతాభావాలకు గురికావద్దు... ప్రతిభతో ఎదగాలి**

*కోదాడ రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదల, ఉన్నత లక్ష్యాల సాధనకు నిరంతర కృషి ఉంటే అంగవైకల్యం అడ్డు కాదని శ్రీలేఖ నిరూపించిందని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ అవార్డు గ్రహీత మౌత్ పెయింటర్ శ్రీలేఖ పెయింటింగ్ ప్రదర్శనలో ఆయన అభినందించి మాట్లాడారు. శరీరంలో తల తప్ప ఏ అవయవం కదిలించలేని స్థితిలో ఉన్న శ్రీలేఖ నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థినిలు తమకు ఎటువంటి లోపాలు ఉన్నా, ఇబ్బందులు ఎదురైనా అధైర్యపకుండా శ్రీలేఖను ఆదర్శంగా తీసుకుని ప్రతిభతో ప్రతి రంగంలో రాణించాలన్నారు. ఆత్మనూన్యతా భావాలకు గురై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని సూచించారు. సమాజం నుండి ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆత్మవిశ్వాసమే మౌత్ పెయింటర్‌గా



తనకు ఎంతో గుర్తింపును, గౌరవాన్ని తెచ్చిందన్నారు. కళాశాల విద్యార్థుల ప్రసంగం నుండి తాను ఎంతో ప్రేరణ పొందానని విద్యార్థినిలకు కితాబిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శ్రీలేఖను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నాగార్జునరావు, విద్యావేత్త గోనరెడ్డి రామలింగేశ్వరరావు, పోతుగంటి పద్మ, రవీందర్‌రెడ్డి, స్వర్ణభారతి ట్రస్టు నిర్వాహకులు చెన్నకేశవరావు, రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలి

*మునగాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త*




ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి కోరారు. గురువారం మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరు ధాన్యాల పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిరు ధాన్యాల సాగుకు ఇదే అనువైన సమయమన్నారు. ఐక్యరాజ్య సమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. 1960 హరిత విప్లవం తరువాత భారతదేశంలో చిరుధాన్యాల సాగు, వినియోగం క్షీణించిందన్నారు. ప్రతి ఒక్కరు తమకున్న వ్యవసాయ భూములలో కొద్దిపాటి భూములలో చిరుధాన్యాల సాగు చేపట్టాలని కోరారు. ఈ సంద ర్భంగా చిరుధాన్యాలైన రాగులు, కొర్రలు, అండుకొర్రలు, అరికలు, సామలు, జొన్నలు, సజ్జలు తదితర పంటల మెలకువలు, యాజమాన్య పద్దతులు వివ రించడం జరిగింది. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజు చిరుధాన్యాలు తీసు కుంటే రోగ నిరోధకశక్తి పెరుగు తుందన్నారు. దీర్ఘకాలిక ప్రయోజ నాలు ఉంటాయన్నారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ లాంటి జబ్బులు వచ్చే అవకాశం లేదన్నారు. రక్త పోటు ఉంటే అవి అదుపులో ఉంచు తాయన్నారు. అనంతరం నిర్వహించిన చిరుధాన్యాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.




## 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

*దమ్మపేట, డిసెంబర్ 21 ప్రభావార్త:*



2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు దమ్మపేట బాలుర ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ జాను నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆంగ్ల మాద్యమంలో బోధన చేస్తూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సహజ సిద్దమైన నైపుణ్యాలను వెలికితీయడానికి గురుకులాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా ఉమ్మడి జిల్లా యూనిట్‌లోని విద్యార్థులను ఎంపిక చేసి సీటు కేటాయించడం జరుగుతుందన్నారు. 2024 ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇందుకు గాను విద్యార్థులు ఆన్‌లైన్‌లో తమ వివరాలతో కూడిన దరఖాస్తులను 2024 జనవరి 6వ తేదీ లోపు నమోదు చేసుకోవాలన్నారు.

## పేటలో క్రైస్తవ సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో క్రిస్‌మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రీస్తు రాకను ఆహ్వానిస్తూ క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో సంఘస్థులు ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. ఇందులో భాగంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి శాంటాక్లాజ్ వేష ధారణలతో ప్రభువైన ఏసుక్రీస్తు పుట్టకను ఆహ్వానిస్తూ సంఘస్థుల గృహాల్లో సువార్త కార్యక్రమాలు చేశారు. సిఎస్ఐ చర్చి పాస్టర్ దేవదానం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘస్థులు పలువురు పాల్గొన్నారు.

## హరితహారం పనులు పరిశీలించిన సర్పంచ్



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని హరితహారం పనులను స్థానిక సర్పంచ్ అట్టం రమ్య గురువారం పరిశీలించారు. పంచాయతీకి సంబంధించిన నర్సరీలో హరితహారం మొక్కల పెంపకానికి సంబంధించి మట్టితో బ్యాగ్‌లను నింపి సిద్ధం చేస్తున్నారు. కాగా ఈ పనులను పరిశీలించిన సర్పంచ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఓ హరికృష్ణ, ఎఫ్ఎ వెంకటేశ్వరావు, టిఎ మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

*అశ్వారావుపే రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల విద్యాలయాల్లో ప్రవేశం పొందుటకు గాను అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఓ పిఓ ప్రతీక్‌జైన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరంలో అన్ని గురుకులాలు(ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్)ల్లో 5వ తరగతిలో ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకొని 2024 జనవరి 6వ తేదీ లోపు రూ.100లు రుసుం చెల్లించి రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, ఫోన్ నెంబర్ దరఖాస్తులో పొందుపరచాలని అన్నారు. ప్రవేశ పరీక్ష 2024 మార్చి 11న ఉంటుందని తెలిపారు.

## కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన సేవ: పరికపల్లి



**కొణిజర్ల,డిసెంబర్21,ప్రభాతవార్త:**
మండల పరిధిలో పెద్దమునగాల గ్రామానికి చెందిన బైరం ఖాసిం ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రేస్ నాయకులు, స్థానిక సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు గురువారం పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని తెలిపి కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పరికపల్లి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన సమాజ సేవ అని, మనం చేసే సాయం ద్వారా ప్రేరణ పొంది ఇతరులు కూడా సాయం చేసేవిధంగా ఉండాలని తెలిపి బైరం ఖాసిం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తలారి చిన్న గురవయ్య, తలారి చందు, ముల్లగిరి రత్తయ్య, తలారిరామకృష్ణ, లింగాల బుల్లోడు, తలారి నాగేష్, తలారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎస్‌సిఇఆర్‌టి బృందం సభ్యులు



**అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
ఎస్‌సిఇఆర్‌టి బృంద సభ్యులు గురువారం మండలంలో పర్యటించి పాఠశాలలను సందర్శించారు. మండలంలోని నారాయణపురం, నందమూరినగర్ ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు సందర్శించి నిర్వహణ తీరు, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. టిఎల్‌ఎం వినియోగం, తరగతి గదిలో బోధనాతీరు పరిశీలించి తొలిమెట్టు నిర్వహణలో ఎదురౌతున్న సమస్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నందమూరినగర్ పాఠశాల ఉపాధ్యాయులు మల్లిఖార్జునరావు పనితీరు ప్రశంసనీయంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు కార్తీక్, మురళి, తొలిమెట్టు నోడల్ అధికారి ప్రసాదరావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం హరిత, సిఆర్‌పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహనుండాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
మహిళా బాలల హక్కుల చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రోగ్రామ్ రిసోర్స్ పర్సన్ గుడివాడ అశోక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీటి పడావో, బేటి బచావో కార్యక్రమంలో భాగంగా ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ నుండి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ బాలబాలికలు తమ హక్కులపైన తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడంతో పాటు పలు సూచనలు చేశారు. అనంతరం బ్రూణహత్యలు నివారించడం లింగనిష్పత్తిలో ఉన్న వత్యాసాలను తగ్గించడంపై పల్లెసుద్దులు, నాటికల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, ఉపాధ్యాయ సిబ్బంది వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువు సొసైటీ సభ్యత్వాలపై విచారణ



**కారేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
చెరువు సొసైటీ సభ్యుల వివాదంలో నెలకొన్న అంశంపై సభ్యత్వాన్ని తొలగించారని పలువురు చేసిన ఫిర్యాదు మేరకు సదరు సొసైటీ చెరువులో ఉన్న సభ్యత్వాలపై గురువారం మత్స్యశాఖ జిల్లా అధికారి ఆంజనేయ స్వామి విచారణ చేపట్టారు. మండల పరిధిలోని గేటు కారేపల్లి పెద్ద చెరువు, ఇతర కుంటలలో మత్స్యకారులు ఏళ్ల తరబడి సొసైటీలో ఏర్పాటు చేసుకొని చెరువులను జీవనాధారంగా బ్రతుకుతున్నామని, ఈ క్రమంలో సుమారు నాలుగేళ్లుగా తమను సభ్యులుగా అంగీకరించడం లేదని సొసైటీకి చెందిన మత్స్యకారులు పలు దఫాల్లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. వీటి పైన స్పందించిన ఏ డి ఏ ఆంజనేయస్వామి ఎన్నికల అనంతరం పూర్తాస్థాయిలో విచారన చేపట్టి సమన్యను పరిష్కరిస్తామని గతంలో హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు గురువారం మండల పరిధిలోని గేటు కారేపల్లి పంచాయతీ కార్యాలయంలో సొసైటీలో ఉన్న పాత, కొత్త సభ్యులందరితో మాట్లాడారు. సొసైటీలో సభ్యులుగా ఉన్న వారిని ఎవరు తొలగించారు విచారణ చేపడతామని, నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, కారేపల్లి మత్స్యకారులు తురక నారాయణ, తురక కోటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి,డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
సింగరేణి మండలం గాదెపాడు రేషన్ షాప్ డీలర్, కెలోత్ సూర్య సూర్యకుమార్ తండ్రి, కెలోత్ ఈర్యానాయక్ ఇటీవల ఆనారోగ్యంతో మరణించారు. ఆయన దశదిన కార్యక్రమమును గురువారం గాదెపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యి కుటుంబ సభ్యులను ఓదారి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మాజి ఎంపిటిసి బానోత్ రాంచందర్, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, వైరా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గూగులోత్ రాము, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గూగులోత్ భీముడు, యువజన కాంగ్రెస్ వైరా నీయోజకవర్గం ఉపాధ్యక్షులు ధారావత్ వినోద్, కడియల సుధాకర్, తోటకురి రాంబాబు, బానోత్ రుప్లానాయక్, బోడ సెట్రాం,మాలోత్ భావుసింగ్, వాంకుడోత్ గాంధీ, అజ్మీర ఈర్యానాయక్, బానోత్ నాగేశ్వరావు, పోట్లకాయల వెంకటేశ్వర్లు, గూగులోత్ కళ్యాణ్, భూక్యసక్రియ, చందావత్ వినోద్, అజ్మీర నరేష్, కెలోత్ శ్రీను, బానోత్ బహనుమ, బోడా అఖిల్, మైనారిటీ నాయకులు శేక్ జానీ, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరం ద్వార దర్శనానికి ఏర్పాట్లు

**కారేపల్లి,డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
వైకుంత ఏకాదశిని పురస్కరించుకొని శనివారం తెల్లవారుజామున శ్రీ లక్ష్మీ పద్యావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కారేపల్లి (సంత) దేవాలయంలో స్వామివారికి విశేష పూజలు జరుపబడునని దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గురువారం చైర్మన్ విలేకరులతో మాట్లాడుతూ వైకుంత ఏకాదశి సందర్భంగా స్వామివారికి స్నపన తిరుమంజనం, విశ్వక్సేనారాధన విశేష పూజలు జరిపలి బ్రహ్మ ముహూర్తమున స్వామి వారు ఉత్తర ద్వారం దర్శనతం ఇస్తారని అన్నారు. శ్రీమన్నారాయణ తన చతుర్మాస్య యోగాన్ని ద్రానంతరము ఏకాదశి రోజున దర్శన భాగ్మము కల్పించి అందరి అభిష్టాలు నెరవేర్యుతారని, ఈ వైకుంత ఏకాదశి సందర్భంగా నిర్వహించడు ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహాన్ని పొంది, తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.




## సునీత పుట్టినరోజున నిత్యావసర సరుకులు అందజేత

### అభాగ్యులకు అనాధలకు అండగా ఉందాం: మాదినేని



**వైరా,డిసెంబర్21,ప్రభాతవార్త:**
సమాజంలో ప్రతిఒక్కరూ అభాగ్యులకు అనాధలకు అండగా ఉండాలని, 5వ వార్డు కౌన్సిలర్ రీజియన్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత అన్నారు. వైరాలోని 13వ వార్డులో స్థానిక గర్ల్స్ హాస్టల్ నందు నివాసం ఉంటున్న తల్లి, తండ్రి, తాత లేనటువంటి దివ్యాంగురాలు అయిన గాజుల రూతు, అమ్మమ్మ దగ్గర నివాసం ఉంటూ జీవితం సాగిసూనత ఉంది. ఆర్థిక పరిస్థితి అంతగా లేనటువంటి కుటుంబ విషయం తెలుసుకొని మాదినేని సునీత తన పుట్టినరోజు సందర్భంగా నిరుపేద దివ్యాంగురాలికి రూ.5వేలు విలువైన నిత్యవసర సరుకులు నెలవారి బియ్యం అందించి ఆమె ధాతృత్వం చాటుకున్నారు. అనంతరం సునీత మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని సమాజంలో ఉన్న ప్రతిఒక్కరూ అభాగ్యులకు అండగా ఉండి ఆదుకోవాలని తెలిపారు. చేయూత అందించినప్పుడే తృప్తి కలుగుతుందని సేవలందించడానికి సరైన మార్గం నిస్వార్థ సేవలను అందించడంలో సరైన మార్గం లయన్స్‌క్లబ్ మాత్రమేనని సునీత అన్నారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వరనయంలో ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నామని వారి అవసరాలు తీర్చడం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో జోన్ రీజియన్ జిల్లాలోని క్లబ్ ముందంజలో ఉందని ఆమె అన్నారు. అనేక కార్యక్రమాలు చేపట్టిన క్లబ్ కార్యవర్గాన్ని ఆమె అభినందించారు. అనంతరం వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మదుసూదన్‌రావు గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ మాదినేని సునీత భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని తన పుట్టినరోజున నిరుపేదకు నిత్యవసర సరుకులు అందించడం పట్ల వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేందర్‌రావు, స్వచ్ఛంద సేవకురాలు మాదినేని నాగరాణి, కాటేపల్లి రామకృష్ణ, కట్ల సురేష్, మాదినేని లక్ష్మణరావు, గాజుల పద్మ, సైదులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన క్లబ్ సభ్యులు అందరికి సునీత కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్‌షాక్‌తో వరికోత యంత్రం డ్రైవర్‌కి గాయాలు




**వైరారూరల్,డిసెంబర్21,ప్రభాతవార్త:**
వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో వరికోత యంత్రానికి విద్యుత్ కేబుల్ వైరు తగిలి వరికోత యంత్రానికి డ్రైవర్‌కి గాయాలయ్యాయి. లింగన్నపాలెం గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పంటను కోత కోసేందుకు వెళుతుండగా గ్రామ సమీపంలో వరి కోత యంత్రానికి విద్యుత్ వైరు తగలడంతో ప్రమాదవశాతునత విద్యుత్ షాక్ తగిలి తమిళనాడు రాష్ట్రానికి చెందిన ధర్మదూరి కార్తికేయ అనే డ్రైవర్‌కు గాయాలై అపస్మారపు స్థితిలో పడిపోవడంతో లింగన్నపాలెం గ్రామానికి చెందిన చంగల పరశురాము వెంటనే కారులో వైరాలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యచికిత్సలు అందించారు. దీంతో స్థానికులు తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

# సింగరేణి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## కార్మికులకు మిఠాయిలు పంచిన ఏఐటియుసి



*సత్తుపల్లి,డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల్లో ఈనెల 27వ తేదీన ఎన్నికలు జరుపుకోవడానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గురువారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణలోని సింగరేణి కార్మిక గుర్తింపు సంఘాలకు ఈనెల 27వ తేదీన ఎన్నికలు జరుపుకోవచ్చని సెంట్రల్ లేబర్ కమిషన్ తేదీని ప్రకటించింది.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నూతనంగా ఏర్పడటంతో రాష్ట్రంలో ఈ ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం సుముఖంగా లేక పోవడం ఎనర్జీ సెక్రటరీతో ఈఎన్నికలు జరగడానికి తాత్కాలికంగా ఎన్నికల నిలుపుదలకు ఫిల్ దాఖలు చేయడం జరిగింది. దీనికి గాను ఐఎన్టియుసి సంఘంతో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐఎన్టియుసితో పాటు సింగరేణిలోని మిగత కార్మిక సంఘాలు సైతం ఎన్నిక వాయిదాకు మద్దతు తెలపడంతో సిఎల్సి కమిషన్ ప్రకటించిన తేదీ ప్రకారమే ఎన్నిక జరగాలని ఏఐటియుసి పట్టు పడుతూ వచ్చింది. ఈ సంఘం ఎన్నిక జరగాలని హైకోర్టును సైతం ఆశ్రయించడం జరిగింది. ఏఐటియుసి కోరిన విధంగా హై కోర్టును ఈ ఎన్నిక 27న జరుపుకోవాలని తీర్పు ఇవ్వడంతో సత్తుపల్లిలోని ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ భరణిల ఆధ్వర్యంలో గురువారం సంతోషంగా తోటి కార్మికులకు మిఠాయిలు పంచారు. అనంతరం జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీలలో గేట్ మీటింగ్లు ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలలో 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఏఐటియుసీ సంఘాన్నిగెలిపించాలని సుధాకర్; భీమయ్య, భరణిలు కోరారు. మొదటి నుండి తాము 27వ తేదీనే ఎన్నిక జరగాలని కోరుకుంటున్నామని, మా కోరికకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇవ్వడం ఏఐటియుసి తొలి విజయంగా భావిస్తూ బుధవారం తోటి కార్మికులకు మిఠాయిలు పంపి సంబరాలు జరుపుకున్నారు. బ్రాంచ్ కోశాధికారి సూర్య ప్రకాష్రావు, జేవీఆర్,కిష్టారం ఓసీల ఫిట్ సెక్రటరీలు బి. నర్సింహారావు , కిషోర్, ఆ సంఘం నాయకులు కాగితం వెంకటేశ్వర్లు, మోతీలాల్, సాంబశివరావు, రామ్మోహన్రావు తదితర సంఘ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటియుసీలో పలు సంఘాల నాయకులు చేరినట్లు వారు తెలిపారు.

# ఎంపిల సస్పెండ్ ప్రజాస్వామ్య విరుద్ధం

*సత్తుపల్లి,డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*




ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకుంటున్నటువంటి ఎంపీలను పార్లమెంట్లో సస్పెండ్ చేయడాన్ని ప్రజా స్వామ్యాన్ని ఖూని చేసిన విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ గురువారం అన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి తమకు కావాల్సి న కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే చట్టాలు తీసుకొస్తున్న నరేంద్ర మోడీని గద్దె దించాలని ఆయన డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధంగా ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేస్తూ పార్లమెంట్లో తమకు నచ్చిన విధంగా బిల్లులు పాస్ చేసుకుంటున్న మోడీ వల్ల ఈ దేశానికి పెను ప్రమాదం ఉందని,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్రమోడీని గద్దెదించి ఈ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాల్సి న అవసరం ప్రతి పౌరుడుపై ఉందని దీనికి ప్రతి ఒక్కరు పార్టీలకు అ తీయుతంగా, కుల, మతాలకు అతీయుతంగా రాబోయే ఎ న్నికల్లో మోడీని గద్దె దింపడమే లక్ష్యంగా ప ని చేయాలని దండు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ప్రభాకర్, యాకూబ్, లాల్ మహ్మద్ , అమీద్,రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తాం

## పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మధు

*సత్తుపల్లి,డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*




రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఏర్పడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానిక తమ సంఘం ఎల్లవేలలా మద్దతు ఇస్తుందని పిఆర్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మోతుకూరి మధు పేర్కొన్నారు.సత్తుపల్లిలో గురువారం చిత్తులూరి ప్రసాద్ భవన్ సంఘ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై పై విధంగా అన్నారు. ఉపాధ్యాయులకు ఏ విధమైన సమస్య వచ్చినా రాష్ట్రా , జిల్లా శాఖలు అండగా ఉంటాయని, పాలక ప్రభుత్వంతో , ప్రజాప్రతినిధులతో స్నేహ పూర్వక వైఖరిని కలిగి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని మధు అన్నారు, ఉపాధ్యాయుల ఫెడింగ్ బిల్లులు మంజూరు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, గత ప్రభుత్వంలో ఆగిపోయిన ఎస్జిటి ఉపాధ్యాయుల పధోన్నతులకు ఏర్పడిన అడ్డంకులు తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక ఉప సంపాదకులు చిత్తులూరి ప్రసాద్, రాష్ట్ర శాఖ అసోసియేట్ అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, పి. చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. ప్రసాద్, రెబ్బా శ్రీను, జిల్లా కార్యదర్శులు దమ్మారపు రవి, కంపటి వెంకటేశ్వరరావు, యుగేంధర్, సత్తుపల్లి, వేంసూరు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేమి రత్నాకర్, చింతా కృష్ణ, లక్ష్మణాచారి, ఆ సంఘ బాధ్యులు మట్టా అజయ్ కుమార్, సుళధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చల్లా రంగయ్యకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు



*తల్లాడ, డిసెంబర్ 21, (ప్రభాతవార్త*

ఇటీవల మృతిచెందిన సిపిఎం నాయకులు, మాజీ ఎంపి కామ్రేడ్ చల్లా రంగయ్య దశదిన కర్మలో సిపిఎం నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధిగా మండల ప్రజలకు సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం రంగయ్య చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, కల్లూరు మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, నల్లమోతు మోహన్రావు, షేక్ మస్తాన్, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, గుంటుపల్లి వెంకటయ్య, పులి వెంకట నర్సయ్య, ఎస్. వెంకట నరసయ్య, సుంకర పెద్ద నరసింహారావు, కోసూరి రమారావు, చిట్టెం వీరయ్య, కొమ్మూరి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు గోవిందు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష సభ్యులను మూకుమ్మడిగా గెంటివేయటం అనాగరిక చర్య



*తల్లాడ, డిసెంబర్ 21, (ప్రభాతవార్త*

భారతదేశ చరిత్రలో తొలిసారిగా ప్రతిపక్ష సభ్యులను మూకుమ్మడిగా అధికార పక్షమైన బిజెపి సస్పెండ్ చేసి అప్రజాస్వామిక చర్యల్లో ఆల్టైం రికార్డు సృష్టించిందని, దీనిని ఖండిస్తూ శుక్రవారం జరగబోయే నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల, ప్రజలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో గురువారం పులి కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో మాచర్ల భారతి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వినిపించే ప్రతిపక్ష సభ్యులను గెంటివేసి మందబలంతో సమావేశాలను కొనసాగించడం అనాగరిక, ఆటవిక చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదినేని రమేష్, తాతా భాస్కర్రావు, అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్రావు, శీలం ఫకీరమ్మ, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, షేక్ నన్నే సాహెబ్, ముచ్చింతల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కల్లూరు, డిసెంబర్ 21, (ప్రభాతవార్త*



కోవిడ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ అశోక్ చక్రవర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలను కోరారు. ఖమ్మం జిల్లాలో కోవిడ్ కేసు నమోదైనందున రెవెన్యూ డివిజన్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కల్లూరు డివిజన్ పరిధిలోని వేంసూరు, సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, ఏన్కూరు మండలాల సంబంధిత శాఖ అధికారులకు, గ్రామ స్థాయి అధికారులకు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు కల్పించి, ప్రతి ఒక్కరు మాస్క్ ధరించి, భౌతిక దూరం పాటించి, శానిటైజర్తో చేతులను శుభ్రం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకం పెంచండి

**-మెరుగైన వైద్య సేవలు అందించండి**
**-24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలి**
**-కరానా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**-అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయండి**
**-జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశం**

నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం పెంచాలని, మెరుగైన వైద్య సేవలను అందించే విధంగా వైద్యాధికారులు పని చేయాలని జిల్లా



కలక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. ప్రస్తుతం కరోనా కేసులు ప్రబలుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. గురువారం గువ్వలగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో ఆయన ఆకస్మాకంగా పర్యటించారు. నేలకొండపల్లిలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేసారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను ఆయన పరిశీలించారు. అటెండెంట్ వెయిటింగ్ హాల్, శవ పరీక్షా కేంద్రాలను వాడుకలోకి తేవాలని ఆయన చెప్పారు. రోజు వారీ ఓపి ఎంత మంది వస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఏయే రక్త పరీక్షలు చేస్తున్నది, రిపోర్టులు ఇస్తున్నది ఆయన అడిగి తెలుసుకున్నారు.



ఆసుపత్రిని మరి ఇంత బలోపేతం చేయనున్నట్లు ఆయన చెప్పారు. 30 పడకల కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో ప్రస్తుతం ఒక రెగ్యులర్ వైద్యాధికారి ఉండగా మరొకరు అవుట్ సోర్సింగ్ ఉన్నారని, త్వరలో అదనంగా ఇద్దరు డాక్టర్లను ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.



అలాగే, నేలకొండపల్లి లోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ సందర్శించి, మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనుల పురోగతిని తనిఖీ చేసారు. రూ.37 లక్షల విద్యాశాఖ నిధులు, రూ.30లక్షల ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న మరమ్మత్తులు, ప్రహరగోడ, కిచెన్‌షెడ్, త్రాగునీటి పనులు, టాయిలెట్ల పనులను ఆయన పరిశీలించారు. మిగులు పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గువ్వలగూడెం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలక్టర్ వి.పి గౌతమ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను ఆయన పరిశీలించారు. కలక్టర్ వి.పి.గౌతమ్ స్వయంగా బ్లాక్‌బోర్డు పై అక్షరాలు వ్రాసి విద్యార్థులతో చదివించారు. చదువులో వెనకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వారి విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని ఆయన చెప్పారు. అనంతరం అదే గ్రామం నందు నిర్మాణంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ పనుల పురోగతిని ఆయన తనిఖీ చేసారు. జనవరి నెలాఖరు కల్లా సబ్ సెంటర్ భవనం మిగిలిన పనులను పూర్తి చేసి అందరికి అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే, గ్రామంలో అసంపూర్తి నిర్మాణాలతో ఉన్న 30 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను ఆయన పరిశీలించారు. అసంపూర్తి నిర్మాణాలతో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు పూర్తి చేసి ఇతర సౌకర్యాల కల్పనకు సుమారు రూ.1.14 కోట్లు అవసరం అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్‌ప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.మాలతి, డిఇవో సోమశేఖరశర్మ, పిఆర్ఇఇ పాండురంగవిటల్, నేలకొండపల్లి ఎంపిడివో కె.జమలారెడ్డి, మండల తహసీల్దార్ అనురాధ, ఎంఇవో బి.రాములు, నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి కె.రాజేష్, డాక్టర్ గీత ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త కళ

**ప్రగతి పథంలో పయనం**
**ఉత్తీర్ణత సాధన లోనూ ఆదర్శం**
**విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు వేదిక**
**కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంను ఏర్పాటు చేయాలి**
**విద్యార్థులు వారి తల్లిదండ్రులు డిమాండ్**

కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త : కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త కళను సంతరించుకుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ



సంవత్సరం విద్యార్థులు ఉత్తీర్ణత సాధన లోనూ ఆదర్శంగా నిలుస్తున్నారు. దీంతో కళాశాల ప్రగతి పథంలో పయనిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు వేదికగా నిలుస్తుంది. గత దశాబ్ద కాలం నుంచి అడ్మిషన్ల విషయంలో కొంత వెనకబడినప్పటికీ కళాశాల గత మూడు ఏళ్ల నుండి క్రమంగా ముందుకు సాగుతూ ఈ విద్యా సంవత్సరం 2023-24 లో 100 మార్కును చేరుకున్నది. ప్రస్తుతం కళాశాల విద్యార్థుల సంఖ్య



148. మూడేళ్ల క్రితం నుంచి ఎంపీసీ గ్రూపును పునరుద్ధరించడం వల్ల గత సంవత్సరం లకావత్ తరుణ్ అనే విద్యార్థి జలంధర్ ఎన్.ఐ.టి లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సీటు సాధించడం అనేది కళాశాల బోధనా సిబ్బంది పనితీరుకు గీటురాయిగా చెప్పుకోవచ్చు. ఎమ్‌సెట్ వ్రాసిన విద్యార్థులలో 80 శాతం మంది క్వాలిఫై అవ్వడం గొప్ప విషయం. కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ను గత విద్యా సంవత్సరం నుండి పునరుజ్జీవింప చేయడం కూడా ఎంతో సానుకూల అంశం. కళాశాల స్థాపించి 20సం.లు గడుస్తున్నా నాల్గు దిక్కులా ప్రహరీ లేకపోవడంతో విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులు ఈ సంవత్సరం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నిధులతో మెయిన్ రోడ్డు వైపు గోడ నిర్మాణం పూర్తవడంతో కొంత తగ్గాయని చెప్పవచ్చు. మెయిన్ గేట్, నామధేయాన్ని సూచించే ఆర్చిల ఏర్పాటుఅయినప్పటికీ కళాశాలలో కొన్ని సమస్యలు నెలకొని ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ డ్రాప్ ఔట్లు అధికంగా ఉండటం అనేది ఇబ్బందికరమైన విషయం. సరైన బస్సు రూట్ సౌకర్యం ఏర్పరచి, బాలికల హాస్టల్ వసతిని కల్పించినట్లయితే ఈ సమస్యను నూరు శాతం అధిగమించగలమని కళాశాల సిబ్బంది, ప్రిన్సిపాల్ మాత్రమే కాక మండల ప్రముఖులు సైతం విశ్వసిస్తున్నారు. కళాశాలలో సరిపడా మరుగుదొడ్లు నిర్మించండి అని తెలంగాణ హైకోర్టు ఆదేశిస్తున్నప్పటికీ కళాశాలకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పను లు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియడం లేదు. అంతేగాక ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ,



జువాలజీ ప్రయోగశాలల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టవలసి ఉన్న ది. మండల కేంద్రం అయిన కామేపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా కేంద్రం లేనందున విద్యార్థులందరూ కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష రాయడానికి వ్యయప్రయాసల కోర్చవలసి వస్తున్నది. ఈ సంవత్సరమైనా ఇంటర్ పరీక్ష కేంద్రం కామేపల్లి కి రావాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామవస్తులు, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో నిరసనదీక్ష



నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: దేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధామంత్రి పట్ల అనుచితంగా వ్యాఖ్యానాలు చేస్తూ రాజ్యాంగ పదవులను కూడా అవహేళన చేసిన ప్రతిపక్ష పార్టీల నాయకుల చర్యలను నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు గురువారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు నిరసనదీక్ష చేపట్టారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల చర్యలను నిరసిస్తూ వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ , బిజెపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజెపి జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, పాగర్తి సుధాకర్, నాయకులు కాళింగ వెంకటేశ్వర్లు, సూరిబాబు మల్లియాదవ్, ఉదయ్‌గౌడ్, రామనాథం, నాగచారి, మన్నె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహించండి



నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, మహేష్, మనోహార్, హరీష్, వెంకటేష్, కృష్ణవేణి, స్వాతి, మీరాబీ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణం కోసం అర్హులైనా వారి నుండి దరఖాస్తుల ఆహ్వానం

కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో ఇంకా మరుగుదొడ్లు లేని ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలు శుక్రవారం సాయంత్రం లోగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి గురువారం కోరారు. ఈ సదవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

## కోవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: కోవిడ్ మళ్ళీ క్రమేపీ పెరుగుతుంది. ఇప్పటికే జిల్లాలో ఒక కరోనా కేసు నమోదైంది. దీంతో కామేపల్లి మండల అధికార యంత్రాంగం అప్రమత్త మవుతోంది. మండల ప్రజలు కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి గురువారం కోరారు. రద్దీ ప్రాంతాలలో మాస్కులు ధరించి ప్రయాణించాలని సూచించారు. మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని అన్నారు. తరచూ చేతులను శుభ్రం చేసుకోవాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.



# నేడు తెప్పోత్సవం





**-వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం**

**-సర్వం సిద్ధం అంటున్న అధికార యంత్రాంగం**

**-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఏఎస్పీ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలు ఈ నెల 13వ తారీఖు నుండి అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. కాగా ఈ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రథమ ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరగనుంది. శుక్రవారం సూర్యస్తమం వేళ స్వామి వారు గౌతమీ నదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై విహరించనున్నారు. ఈ నేపథ్యంలో దేవస్థాన అధికారులు గురువారానికి ప్రత్యేక తెప్పను అలంకరించి సిద్ధం చేశారు. శ్రీస్వామి వారు విహరించేందుకు గోదావరిలో ట్రయన్ రన్‌ను సైతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లును పూర్తి చేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు.

**-ఏర్పాట్లు పూర్తి**

భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తెప్పోత్సవం ఉత్తరద్వార దర్శనంలకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాదాయ శాఖ, గ్రామపంచాయతీ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లును పూర్తి చేశారు. డిశంబర్ 22వ తేదీన శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం సందర్భంగా గోదావరి నదీ తీరాన హంస వాహనాన్ని సిద్ధం చేశారు. అలాగే డిశంబర్ 23వ తేదీన ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్, క్లోరినేషన్ పనులను నిర్వహించారు. పుష్కరఘాట్‌లను శుభ్రం చేసి తాత్కాలిక డ్రస్సింగ్ రూంలు, తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో గోదావరి నదీతీరం వద్ద భక్తులు పుణ్యస్నానం ఆచరించే సమయంలో ఎటువంటి ప్రమాదాలు సంబవించకుండా హెచ్చరిక బోర్డులను, వలలను ఏర్పాటు చేశారు. అలాగే గజ ఈతగాళ్ళను కూడ సిద్ధంగా ఉంచారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఏఎస్పీ పరితోష్ పంకజ్‌లు పర్యవేక్షించారు. ముక్కోటికి భద్రాచలం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.



# కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:**

కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కోవిడ్ ముందస్తు నియంత్రణ చర్యలపై వైద్య శాఖ అధికారులతో సమీక్షించారు. కోవిడ్ వ్యాప్తి చెందకుండా ప్రజలకు తీసుకోవాల్సినర జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మే నెల నుంచి కోవిడ్ పాజిటీవ్ కేసులు నమోదు కాలేదన్నారు. ఇప్పుడు కోవిడ్ లక్షణాలున్న వారికి పరీక్షలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కోవిడ్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని, కోవిడ్ నియంత్రణకు డ్రగ్స్, ఆక్సీజన్, వెంటిలేటర్లు, పీపీఈ కిట్లు, మాస్కులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు పాటించాలని, తప్పనిసరిగా మాస్కులు ధరించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు





**-ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు**

**-పిల్లల్లో అభ్యసన సామార్థ్యాలను పెంచాలి**

**-మణుగూరు మండలంలో పర్యటించిన జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటేశ్వరచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 21**

బోధన విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు ఉంటాయని, మధ్యాహ్నం భోజనం నిర్వాహణలో ,పీఆర్ఎస్ అటెండన్స్‌లో నిర్లక్ష్య దోరణి ఉంటే సహించేది లేదని జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటేశ్వరచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి సమితిసింగారం ప్రాథమిక పాఠశాలలో బోధనలో, మధ్యాహ్నం భోజనం నిర్వాహణలో ,పీఆర్ఎస్ అటెండన్స్‌లో నిర్లక్ష్యంను ప్రదర్శించిన ఇద్దరు ఉపాధ్యాయులకు షొకాజ్ నోటీసులు ఇవ్వాలని మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా మండలంలోని శ్రీసాయినగర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పిల్లల్లో అభ్యసన సామార్థ్యలను పరిశీలించి వాటిని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం మణుగూరు జిల్లా పరిషత్ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్‌ను, రామానుజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాలను సందర్శించి ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తక్కువగా ఉందన్నారు. ఫెస్ రికగ్నేషన్ యాప్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు సైదులు, సతీష్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి వీరాస్వామి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**-అశ్వాపురం మండలంలో...**

మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటేశ్వరచారి గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీతారాంపురం, గొల్లగూడెం గ్రామాల్లోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పిల్లల్లో అభ్యసన సామార్థ్యలను పరిశీలించి వాటిని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం అమలు, మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషిచేయాలని, షెడ్యూల్ ప్రకారం బోధన, అభ్యాసనలో భాగమైన వర్క్ బుక్స్ నిర్వహణ, కరెక్షన్ చేయడం వంటి పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆయన తెలిపారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
మధిర
మధిర టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364